ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
బాపట్ల జిల్లా వార్తలు
3
శుక్రవారం 20 సెప్టెంబరు 2024





రేషన్‌కార్డు కావాలా.. సచివాలయం. కరెంట్ మీటరు సమస్య.. సచివాలయం. ఇంటి పన్నులు.. ప్లాన్లు.. కుళాయి కనెక్షన్లు అవసరమా.. సచివాలయం. ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందాలా.. సచివాలయం. వీధిలో చెత్త.. మురుగు.. తదితర సమస్య పరిష్కారమా.. సచివాలయం. ఇలా స్థానిక సమస్యల నుంచి ప్రజలకు అవసరమైన వివిధ ధృవీకరణపత్రాల వరకు అన్నింటికీ సచివాలయమే దిక్కుగా గత ప్రభుత్వం చేసింది. పంచాయతీరాజ్ వ్యవస్థను, స్థానిక స్వపరిపాలనను నీరుగారుస్తూ జగన్ ప్రభుత్వం తీసుకొచ్చిన సచివాలయ వ్యవస్థకు కూటమి ప్రభుత్వం చెక్ పెట్టేందుకు సిద్ధమైంది. ఈ క్రమంలో తొలిగా సచివాలయ ఉద్యోగులను ఆయా శాఖలకు సర్దుబాటు చేసేలా నిర్ణయం తీసుకుంది. గ్రామ పంచాయతీలకు ప్రాధాన్యం పెంచే దిశగా కూటమి ప్రభుత్వం చర్యలకు ఉపక్రమించింది.

సచివాలయం.. సర్దుబాటు

- ఆయా శాఖలకు ఉద్యోగుల బదిలీ?
- ఇప్పటికే మాతృశాఖకు పంచాయతీ కార్యదర్శులు
- వలంటీర్ల స్థానంలో సచివాలయ ఉద్యోగులకు విధులు
- సచివాలయ సిబ్బంది లాగిన్లలోకి హౌస్‌హోల్డ్ మ్యాపింగ్
- గత ప్రభుత్వంలో పంచాయతీరాజ్‌కు సమాంతరంగా సచివాలయ వ్యవస్థ
- గ్రామ పంచాయతీలకు ప్రాధాన్యం పెంచే దిశగా ప్రభుత్వం చర్యలు

గుంటూరు, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి): వైసీపీ హయాంలో ఏ చిన్న పని వచ్చినా, ఏ అవసరం ఉన్నా, ఏ సమస్య వచ్చినా సచివాలయలదే రాజ్యం. వారి పాలన అంతా సర్వం సచివాలయాలమయం అన్నట్లుగా సాగింది. దీంతో రాజ్యాంగబద్ధమైన పంచాయతీరాజ్ వ్యవస్థ, స్థానిక స్వపరిపాలన ప్రమాదంలో పడిపోయింది. దీంతో కూటమి ప్రభుత్వం సచివాలయ వ్యవస్థపై దృష్టి సారించింది. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే పలు అంశాలపై కీలక నిర్ణయాలు తీసుకున్న కూటమి ప్రభుత్వం సచివాలయ వ్యవస్థకు గుడ్‌బై చెప్పి ఆ స్థానంలో గ్రామ పంచాయతీలకు ప్రాధాన్యం పెంచే దిశగా చర్యలు చేపట్టింది. సచివాలయ ఉద్యోగులను సర్దుబాటు చేస్తామని సూచన ప్రాయంగా చెప్పిన ప్రభుత్వం బుధవారం జరిగిన క్యాబినెట్ సమావేశంలో ఓ నిర్ణయానికి వచ్చింది. నిర్ణయానికి వచ్చిందే తడవుగా చర్యలకు శ్రీకారం చుట్టింది. గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాలో మొత్తం 14,183 మంది సచివాలయ ఉద్యోగులు ఉన్నారు. గుంటూరు జిల్లాలో 4,979 మంది, పల్నాడు జిల్లాలో 4,816 మంది, బాపట్ల జిల్లాలో 4,388 మంది ఉద్యోగులు ఉన్నారు. వారికి గత ప్రభుత్వం నిర్దిష్టమైన జాబ్ చార్టు ఇవ్వకుండా రకరకాల పనులు కేటాయించింది. సచివాలయాల ద్వారా 543 రకాల సేవలు అందిస్తామని చెప్పినా ఆచరణలో కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, 1బీ అడంగల్, పాసు పుస్తకాలు, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ల జారీ మినహా వారు అందించే సేవలు పెద్దగా ఏమీ లేవు. దీంతో ఉద్యోగులంతా ఖాళీగా ఉండడమో, వారి మాతృశాఖకు సంబంధించిన విధులు చేయడమో, మీసేవా కేంద్రాల్లో ఉండే డేటా ఆపరేటర్ల మాదిరిగా మారిపోవడమో జరిగింది. దీనికంతటికీ చెక్ పెట్టేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధమైంది. ఈ క్రమంలో ఇప్పటికే గ్రేడ్- 5 పంచాయతీ కార్యదర్శులను పంచాయతీరాజ్‌శాఖలోకి బదిలీ చేసింది. వారిని ఆయా పంచాయతీలకు కార్యదర్శులుగా నియమించింది. మిగిలిన ఉద్యోగులను కూడా ఆయా శాఖల్లో సర్దుబాటు చేసేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు.

సర్దుబాటుకు సంబంధించి ప్రొఫార్మా రూపొందించాలని అధికారులకు ప్రభుత్వం సమాచారం ఇచ్చినట్లు తెలిసింది. కాగా మహిళా పోలీస్ విషయంలో స్పష్టత రావాల్సి ఉంది. వారిని స్త్రీ, శిశు సంక్షేమ శాఖ పరిధిలోకి తీసుకువెళతారా.. లేక హోమ్ శాఖ పరిధిలో ఉంచుతారా అన్నది తేలాల్సి ఉంది.

వలంటీర్లు కనుమరుగు

తాజా పరిణామాల నేపథ్యంలో వలంటీర్ వ్యవస్థకు ప్రభుత్వం స్వస్తి చెప్పినట్లుగా కనిపిస్తోంది. అసెంబ్లీ ఎన్నికలకు ముందే వైసీపీ ఆదేశాలతో మూడొంతుల మంది వలంటీర్లు రాజీనామా చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గతంలో వలంటీర్లు చేపట్టే పింఛన్ల పంపిణీ తదితర సంక్షేమ కార్యక్రమాలను సచివాలయ ఉద్యోగుల ద్వారా అమలు చేస్తోంది. ఇక పూర్తిగా ఆయా బాధ్యతలను సచివాలయ ఉద్యోగులకే అప్పగించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. వలంటీర్ల లాగిన్లలో ఉన్న లబ్ధిదారుల హౌస్‌హోల్డ్ మ్యాపింగ్‌ను సచివాలయ సిబ్బంది లాగిన్లలోకి మారుస్తున్నారు. ఒక్కో ఉద్యోగికి వంద నుంచి 150 మంది వరకు లబ్ధిదారులు ఉండేలా ఈ మ్యాపింగ్ ప్రక్రియ జరుగుతోంది. ఆ మేరకు నిర్దిష్టమైన ప్రొఫార్మా గ్రామ, వార్డు సచివాలయ డైరెక్టర్ నుంచి జిల్లా అధికారులకు అందింది. ఆ ప్రొఫార్మాలో హౌస్ హోల్డ్ మ్యాపింగ్‌ను రెండు రోజుల్లో పూర్తి చేసి సైన్డ్ కాపీ, సాఫ్ట్ కాపీని మానిటరింగ్ గ్రూప్‌లో పోస్టు చేయాలని ఉద్యోగులకు అధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఉద్యోగుల్లో లాంగ్ లీవ్, మెడికల్ లీవ్, మెటర్నిటీ, స్టడీ లీవ్‌లు తీసుకున్నా, షార్ట్ లీవ్, అబ్‌స్కాన్స్, నాట్ జాయిన్డ్, డెప్యూటేషన్‌పై ఉన్న ఉద్యోగుల వివరాలను కూడా డైరెక్టరేట్‌కు పంపించాలని అధికారులు ఆదేశాలు జారీ చేశారు.

సర్దుబాటు ఇలా..

ఉద్యోగులు	శాఖలు
డిజిటల్, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు	పంచాయతీరాజ్ శాఖ
ఏఎన్ఎంలు	వైద్య శాఖ
వ్యవసాయ సహాయకులు	వ్యవసాయ శాఖ
వెటర్నరీ అసిస్టెంట్లు	పశుసంవర్థక శాఖ
హార్టికల్చర్ అసిస్టెంట్లు	ఉద్యాన శాఖ
ఫిషరీస్ అసిస్టెంట్లు	మత్స్య శాఖ
సర్వే అసిస్టెంట్లు	సర్వే శాఖ
వీఆర్వోలు	రెవెన్యూ శాఖ
మహిళా పోలీసులు	స్పష్టత లేదు



బీసీ స్టడీ సర్కిల్

బీసీ స్టడీ సర్కిల్‌కు.. నిధులు

- కూటమి ప్రభుత్వంలో మళ్లీ పూర్వ వైభవం
- ఇక నిరుద్యోగ యువతకు నిరంతర శిక్షణకు చర్యలు
- గ్రూపు పరీక్షలతోపాటు సివిల్స్ పరీక్షార్థులకు ప్రత్యేక ఏర్పాట్లు
- వైసీపీ హయాంలో పాలకుల నిర్లక్ష్యం స్టడీ సర్కిల్ నిర్వీర్యం

గుంటూరు(విద్య), సెప్టెంబరు 19: ప్రైవేటు కోచింగ్ సెంటర్లలో శిక్షణ తీసుకోలేక.. మెటీరియల్ కొనుగోలు చేయలేక.. పోటీ పరీక్షలకు సరైన శిక్షణ పొందలేక.. ఐదేళ్లుగా అవస్థలు పడిన నిరుద్యోగ యువత కష్టాలకు తెరపడింది. గతంలో ఒక వెలుగు వెలిగి.. ఎందరికో దిక్సూచిగా నిలిచిన గుంటూరులోని బీసీ స్టడీ సర్కిల్ మళ్లీ పూర్వ వైభవం దిశగా సాగనున్నది. వైసీపీ ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యానికి గురై నిర్వీర్యమైపోయిన బీసీ స్టడీ సర్కిల్‌ను తిరిగి గాడిన పెట్టేందుకు కూటమి ప్రభుత్వం నిధులు సమకూర్చేందుకు సిద్ధమైంది. వైసీపీ ప్రభుత్వంలో నిధుల కొరత, నిర్లక్ష్యంతో బీసీ యువతకు దూరమైన శిక్షణా కార్యక్రమాలు మళ్లీ ప్రారంభం కానున్నాయి. ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిర్వహించిన సమీక్షలో రాష్ట్రంలోని బీసీ స్టడీ సర్కిళ్లకు రూ.10 కోట్లు వరకు నిధులు విడుదల చేయాలని నిర్ణయించారు. ఈ నేపథ్యంలో ఉమ్మడి గుంటూరు జిల్లా యువత కోసం రాజాగారితోటలో ఉన్న బీసీ స్టడీ సర్కిల్‌కు రూ.25 లక్షల నుంచి రూ.35 లక్షల వరకు నిధులు విడుదల అయ్యే అవకాశం ఉందని సంబంధిత అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ నిధులతో ఇక నుంచి ఏటా వంద మందికి సివిల్స్ శిక్షణ ఇప్పించాలని యోచిస్తున్నారు. అంతేకాకుండా గ్రూపు పరీక్షలకు కూడా యువతకు ప్రత్యేక శిక్షణ ఇప్పించాలని అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రస్తుతం అద్దె భవనంలో ఉన్న స్టడీ సర్కిల్‌కు సొంత భవనం కోసం కూడా ఏర్పాట్లు చేస్తున్నారు.

నిరుద్యోగ యువతకు మార్గదర్శి..

ఉద్యోగాల భర్తీ కోసం ప్రభుత్వం విడుదల చేసే నోటిఫికేషన్లకు అనుగుణంగా బీసీ స్టడీ సర్కిల్‌లో శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తారు. డీఎస్సీ, పోలీసు ఉద్యోగాల, స్టాఫ్ సెలక్షన్ కమిషన్, బ్యాంకు, రైల్వే, గ్రూపు, సివిల్స్ ప్రిలిమినరీ పరీక్షలకు ఇక్కడ నిష్ణాతులైన అధ్యాపకులతో ప్రత్యేక శిక్షణ ఇస్తారు. ఆయా పోటీ పరీక్షలకు బయట శిక్షణ తీసుకుంటే ఒక్కో పరీక్షకు సంబంధించి సగటున రూ.10 వేల నుంచి రూ.15 వేల వరకు అభ్యర్థులు చెల్లించుకోవాల్సిన దుస్థితి. దీనికి తోడు పుస్తకాల కొనుగోలు, మెటీరియల్‌కు అదనంగా చెల్లించాలి. ఈ నేపథ్యంలో బీసీ స్టడీ సర్కిల్ నిరుద్యోగ యువతకు ఆశాకిరణంగా మారింది. శిక్షణ కోసం అభ్యర్థులకు ముందుగా అంతర్గతంగా రాత పరీక్ష నిర్వహిస్తారు. ఆ తర్వాత అభ్యర్థుల విద్యార్హతలు పరిశీలించి మెరిట్ ఉన్న వారిని ఎంపిక చేసి ఆయా పోటీ పరీక్షలకు ప్రత్యేకంగా శిక్షణ కోసం ఎంపిక చేస్తారు. ఎంపికలో బీసీ యువతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వడంతోపాటు ఎస్సీ, ఎస్టీ, ఓసీ సామాజికవర్గాల యువతకు కూడా అవకాశం కల్పిస్తారు. ఇక్కడ శిక్షణ పొందిన ఎంతోమంది యువకులు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి నేడు ఉన్నత స్థానాల్లో ఉన్నారు. శిక్షణ కోసం ఉమ్మడి గుంటూరు జిల్లాలోని మారుమూల ప్రాంతాల నుంచి ఎంతోమంది యువత పోటీ పడతారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఇక్కడ ఉన్న గ్రంథాలయంలో పోటీ పరీక్షల పుస్తకాలు చదువుతూ పరీక్షలకు సిద్ధం అయ్యేవారు కూడా ఉన్నారు.

గత ప్రభుత్వ హయాంలో నిర్వీర్యం

వైసీపీ ప్రభుత్వ హయాంలో నిధుల లేమి, పాలకుల నిర్లక్ష్యంతో బీసీ స్టడీ సర్కిల్ దాదాపు నిర్వీర్యమైందనే చెప్పాలి. చివరలో గ్రూపు పరీక్షలకు అరకొర శిక్షణ ఇవ్వడం మినహా నాలుగున్నర సంవత్సరాలు నిరుద్యోగులకు ఎటువంటి శిక్షణ కార్యక్రమాలు లేవు. గత ప్రభుత్వం చివర దశలో డీఎస్సీ, గ్రూపు పరీక్షలకు రెండు నోటిఫికేషన్లు తప్ప ఇతరత్రా ఎటువంటి ఉద్యోగాల భర్తీ నోటిఫికేషన్లు ఇవ్వలేదు. కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్లు విడుదల చేసినా వాటికి సంబంధించి కూడా స్టడీ సర్కిల్‌లో రాష్ట్ర ప్రభుత్వం శిక్షణకు కనీస చర్యలు తీసుకోలేదు. ఫలితంగా వైసీపీ ప్రభుత్వ హయాంలో నిరుద్యోగ యువత తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

25, 26న జిల్లా వ్యాప్తంగా గ్రామసభలు

- బాపట్ల విజన్ లక్ష్యంతో సభలు నిర్వహించాలి
- అధికారులకు సూచించిన కలెక్టర్ వెంకటమురళి



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటమురళి

బాపట్ల, సెప్టెంబరు 19: జిల్లా వ్యాప్తంగా ఈ నెల 25, 26 తేదీల్లో గ్రామసభలు నిర్వహించాలని కలెక్టర్ జె.వెంకటమురళి తెలిపారు. జిల్లా అధికారులు, నియోజకవర్గ, మండల ప్రత్యేకాధికారులతో గురువారం కలెక్టర్ వీక్షణ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండల విజన్, బాపట్ల విజన్ లక్ష్యంతో గ్రామసభలు నిర్వహించాలన్నారు. చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ నిర్ణయాలను గ్రామ సభల ద్వారా ప్రజలకు తెలియపర్చాలన్నారు. గృహాలకు గ్రామ సచివాలయాల సిబ్బందితో మ్యాపింగ్ చేయాలన్నారు. ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. సమావేశంలో జేసీ ప్రఖర్‌జైన్, డీఆర్వో సి.హెచ్.సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత ఇసుకకి సాంకేతిక పరిజ్ఞానం

ఉచిత ఇసుక విధానం సమర్థంగా నిర్వహించడానికి అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చినట్లు కలెక్టర్ తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గురువారం వర్చువల్ విధానంలో ఇసుక ఆన్‌లైన్ బుకింగ్‌ను ప్రారంభించారు. జిల్లా నుంచి కలెక్టర్ జె.వెంకటమురళి, జాయింట్ కలెక్టర్ ప్రఖర్‌జైన్ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మైన్స్ ఏడీ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

చీరాల ఎస్టీవో సరెండర్

- మిగిలిన ఆరుగురు ఉద్యోగుల బదిలీ
- చీరాల ఉప ఖజానా కార్యాలయం ప్రక్షాళన
- డైరెక్టర్ ఆఫ్ ట్రెజరీస్ అకౌంట్స్‌కు కలెక్టర్ సిఫార్సు



భాగ్యలక్ష్మి, ఎస్టీఓ, చీరాల

చీరాల, సెప్టెంబరు 19: అవినీతి ఆరోపణలు, ఆధిపత్యపోరు నెలకొన్న చీరాల ఉప ఖజానా కార్యాలయాన్ని కలెక్టర్ వెంకటమురళి ప్రక్షాళన చేశారు. ఎస్టీవో భాగ్యలక్ష్మిని డైరెక్టర్ ఆఫ్ ట్రెజరీస్ అకౌంట్స్‌కు సరెండర్ చేశారు. సస్పెండ్ తర్వాత ఆమెపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని, మిగిలిన ఆరుగురు ఉద్యోగులను బదిలీ చేయాలని డైరెక్టర్ ఆఫ్ ట్రెజరీస్ అకౌంట్స్‌కు సిఫార్సు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. కార్యాలయ ఉద్యోగులు హద్దులు మీరిన నేపథ్యంలో ఆంధ్రజ్యోతిలో మూడు రోజులుగా వరుస కథనాలు వెలువడ్డాయి. ఈ క్రమంలో స్పందించిన కలెక్టర్ చీరాల ఆర్డీవో సూర్యనారాయణరెడ్డి, డీటీవో శివకామేశ్వరిలతో విచారణ చేయించి వారిచ్చిన నివేదిక ఆధారంగా చర్యలు చేపట్టారు. ఎస్టీవో, మిగిలిన ఆరుగురు ఉద్యోగులు ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించడంతో అవసరార్థులు ఇబ్బంది పడినట్లు విచారణలో తేలినట్లు గురువారం కలెక్టర్ తెలిపారు. రెండు నెలలుగా ఉద్యోగులు, పెన్షనర్లకు సంబంధించి బిల్లులు సక్రమంగా విడుదల చేయలేదన్నారు. ఎస్టీవో భాగ్యలక్ష్మి ఆఫీస్ ఆర్డర్ నేపథ్యంలో ఆరుగురు ఉద్యోగులు తమ లాగిన్‌లో చేయాల్సిన బిల్లులను పాస్ చేయకుండా అందుకు సంబంధించిన వారిని ఇబ్బంది పెట్టారన్నారు. ఈ విషయాన్ని ఎస్టీవో ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లలేదని తెలిపారు. ఈక్రమంలో కార్యాలయం ప్రక్షాళనలో భాగంగా ఎస్టీవోను డైరెక్టర్ ఆఫ్ ట్రెజరీస్ అకౌంట్స్‌కు సరెండర్ చేస్తూ, మిగిలిన ఆరుగురు ఉద్యోగులను సుదూర ప్రాంతాలకు బదిలీ చేయాలని సిఫార్సు చేశామన్నారు. ఈ చర్యలు కేవలం ఒక్క ఎస్టీవో కార్యాలయానికి మాత్రమే కాదని, నిబంధనలను ఉల్లంఘించి, అవినీతికి పాల్పడే ప్రతీ శాఖకూ వర్తిస్తుందని కలెక్టర్ హెచ్చరించారు.

ఇష్టారాజ్యంగా ఇసుక తవ్వకాలు

- గుండ్లకమ్మ బ్రిడ్జికి పొంచి ఉన్న ప్రమాదం



చిలకలేరు వాగులో బ్రిడ్జి అంచున ఇసుక తవ్వకాలతో ఏర్పడిన గుంతలు



గుండ్లకమ్మ నది బ్రిడ్జి ఎగువన ఇసుక తవ్వకాలతో ఏర్పడిన గుంతలు



అద్దంకి సమీపంలో గుండ్లకమ్మ నది బ్రిడ్జి దిగువ అంచున ఇసుక తవ్వకాలతో ఏర్పడిన గుంతలు

అద్దంకి, సెప్టెంబరు 19: గుండ్లకమ్మ నదిపై అద్దంకి పట్టణానికి సమీపంలోని బ్రిడ్జికి సమీపంలో ఇష్టారాజ్యంగా ఇసుక అక్రమ తవ్వకాలు జరుగుతున్నాయి. బ్రిడ్జికి ముప్పుగా ఉన్నా అక్రమార్కులు తవ్వకాలు చేపడుతున్నా అధికారులు పట్టించుకోవడంలేదు. గత ప్రభుత్వంలో జరిగినట్లుగానే ప్రస్తుతం కూడా నదిలో ఇసుక తవ్వకాలు యథేచ్ఛగా సాగుతున్నాయి. గతంలో ఇసుక తవ్వకాలు బ్రిడ్జికి దూరంగా జరిగేవి. వైసీపీ అధికారంలో ఉన్నంతకాలం ఇసుకాసురులు రెచ్చిపోయి ఎక్కడ పడితే అక్కడే తవ్వకాలు జరిపారు. బ్రిడ్జి, రక్షిత మంచినీటి పథకాలు, ఎత్తిపోతల పథకాల సమీపంలో ఇసుక తవ్వకాలు జరిగాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా అదే పంథా కొనసాగుతుంది. బ్రిడ్జికి సమీపంలో రెండువైపులా ఇసుక తవ్వకాలు చేస్తుండడంతో కోతకు గురై బ్రిడ్జికి ప్రమాదం వాటిల్లే అవకాశం ఉందని పలువురు వాహనచోదకులు ఆందోళన చెందుతున్నారు. అద్దంకి, ముండ్లమూరు, తాళ్లూరు మండలాల సరిహద్దులో కుంకుపాడు వద్ద చిలకలేరు వాగులో కూడా ఇష్టారాజ్యంగా ఇసుక తవ్వకాలు జరుగుతున్నాయి. కుంకుపాడు-తాళ్లూరు రోడ్డులో బ్రిడ్జికి సమీపంలో రెండు వైపులా ఇసుక తవ్వకాలు చేస్తున్నారు. అధికారులు స్పందించి బ్రిడ్జిల సమీపంలో ఇసుక తవ్వకాలు జరగకుండా చర్యలు చేపట్టాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమై సీఐ కృష్ణయ్య దృష్టికి తీసుకుపోగా ఇసుక అక్రమ తోలకాలపై ప్రత్యేక నిఘా ఉందని, అలాంటి చర్యలకు పాల్పడితే వాహనాలను సీజ్ చేసి, కేసులు నమోదు చేస్తామని తెలిపారు.

మిర్చి ధరపై గందరగోళం

- వ్యాపారుల ప్రకటనలతో రైతుల్లో అయోమయం
- మార్కెట్ పెరిగే అవకాశం ఉందని కొందరి విశ్లేషణ
- అలాంటి పరిస్థితి లేదని మరికొందరి వాదన
- రూ.18 వేల వద్ద కొనసాగుతున్న డీలక్స్ రకాలు



గుంటూరు, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి): మిర్చి ధరపై వ్యాపారులు కొంతమంది పరస్పర విరుద్ధమైన సందేశాలతో రైతులను అయోమయంలో పడేస్తున్నారు. కొందరేమో ధర పెరుగుతుందని, మరికొందరు పెరగకపోవచ్చని సామాజిక మాధ్యమాల ద్వారా సందేశాలు పంపిస్తున్నారు. ఇందుకు ఎవరి విశ్లేషణ లు వారు చేస్తున్నారు. దీంతో రైతులు శీతల గిడ్డంగుల్లో నిల్వ చేసిన మిర్చిని విక్రయించాలా, మరికొన్ని రోజులు నిరీక్షించాలా అన్న విషయాన్ని తేల్చుకోలేకపోతున్నారు. నిశితంగా మార్కెట్‌ని గమనిస్తూ కొద్దికొద్దిగా మిర్చిని విక్రయిస్తున్నారు. ఈ నేపథ్యంలో రూ.18 వేల వరకు పెరిగిన తేజ, 341 వెరైటీ ధరలు గత వారం, పది రోజుల నుంచి స్థిరంగా కొనసాగుతున్నాయి. మరోవైపు రోజుకు 50 వేల మిర్చి టిక్కీల వరకు అమ్మకాలు జరుగుతున్నాయి. గత ఏడాది ఎగుమతులు సరిగా లేకపోవడం, పంట విస్తీర్ణం పెరిగిన కారణంగా సీజన్‌లో ఆశించినంతగా క్రయవిక్రయాలు జరగలేదు. దాంతో మేలో గుంటూరు యార్డుకు వేసవి సెలవులు ప్రకటించే నాటికి శీతల గిడ్డంగుల్లో 80 లక్షల టిక్కీల వరకు నిల్వ అయ్యాయి. జూన్ నుంచి కూడా ఎగుమతుల్లో జోరు కనిపించడం లేదు. అయితే ఈ ఏడాది వర్షాకాలంలో మిర్చి పండించే పలు రాష్ట్రాల్లో ప్రకృతి విపత్తులు సంభవించాయి. ఉమ్మడి గుంటూరు జిల్లాలోనూ భారీ వర్షాలు, వరదలు నెలకొన్నాయి. సాధారణ మిర్చి సాగు విస్తీర్ణం 47,534 హెక్టార్లు కాగా 15 రోజుల క్రితం వరకు కూడా కేవలం 1,333 హెక్టార్లలో మాత్రమే నాట్లు వేశారు. అందులో తుపానుతో 153 హెక్టార్లు దెబ్బతిన్నది. అలానే తెలంగాణలోని వరంగల్, ఖమ్మం జిల్లాల్లోనూ ప్రకృతి విపత్తులు సంభవించాయి. గుజరాత్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటకలోనూ ఇంచుమించు ఇలాంటి పరిస్థితే నెలకొన్నది. ప్రస్తుతం ఆయా రాష్ట్రాల నుంచి పచ్చి మిర్చి దిగుమతి అవుతూ కూరగాయల మార్కెట్‌ని ముంచెత్తుతున్నది. దీనిని పరిగణనలోకి తీసుకుంటే తర్వాత వచ్చే కోతల్లో దిగుబడి తగ్గడంతో పాటు నాణ్యత ఉండదు. ఈ పరిస్థితిపై కొంతమంది వ్యాపారులు రాబోయే రోజుల్లో మిర్చికి డిమాండ్ ఏర్పడి ధర పెరుగు తుందని అంచనా వేశారు. కాగా కొద్దిమంది మాత్రం అలాంటి పరిస్థితి ఏమి ఉండదని చెబుతున్నారు. కోల్డ్‌స్టోరేజ్‌ల్లో 49 లక్షల టిక్కీల వరకు నిల్వలు ఉన్నాయని, రాబోయే రెండు, మూడు నెలల్లో విక్రయించుకోకపోతే కొత్త పంట వచ్చి ధర తగ్గిపోయే అవకాశం ఉందంటున్నారు. ఈ వాదనని కొందరు కొట్టిపారేస్తున్నారు. ఏటా సీజన్ ప్రారంభయ్యే నాటికే కోల్డ్‌స్టోరేజ్‌ల్లో 10 లక్షల టిక్కీలు నిల్వ ఉంటాయని, దీనిని పరిగణనలోకి తీసుకుంటే రాబోయే నాలుగు నెలలకు 40 లక్షల టిక్కీలు అందుబాటులో ఉంటాయని చెబుతున్నారు. అక్టోబరులో మరోసారి ప్రకృతి విపత్తులు సంభవించే అవకాశం ఉండటంతో కచ్చితంగా ధర పెరుగుతుందని చెబుతున్నారు. ఈ విధమైన ప్రకటనలతో రైతులు అయోమయానికి గురవుతున్నారు.

నిజాన్ని అంగీకరించండి లేదా పోరాడండి

కొరియోగ్రాఫర్ షేక్ జానీబాషా (జానీ మాస్టర్) లైంగిక ఆరోపణలు ఎదుర్కోవడంతో ఆయనపై పోక్సో కేసు నమోదు చేసి అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. తాజాగా ఈ విషయంపై నటుడు మంచుమనోజ్ స్పందించి.. ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు. 'తప్పు చేస్తే అంగీకరించండి లేదా పోరాటం చేయండి. అంతేకాని పారిపోవద్దు' అని ఆయన హితవు పలికారు. "జానీ మాస్టర్.. కెరీర్ పరంగా ఈ స్థాయికి వచ్చేందుకు మీరు ఎంతలా శ్రమించారో అందరికీ తెలుసు. ఈరోజు మీపై ఇలాంటి ఆరోపణలు రావడం చూస్తుంటే నా హృదయం ముక్కలవుతోంది. నిజం ఎప్పటికైనా బయటపడుతుంది. తప్పు ఎవరిది అనేది చట్టం నిర్ణయిస్తుంది. ఒక మహిళ తన స్వరాన్ని వినిపించినప్పుడు





పారిపోవడం అనేది సమాజానికి, రానున్న తరాలకు ఒక ప్రమాదకరమైన సందేశాన్ని ఇస్తుంది. జానీ మాస్టర్.. నిజాన్ని ఎదుర్కొండి. మీరు ఏ తప్పూ చేయకపోతే పోరాటం చేయండి. మీరు దోషి అయితే.. దానిని అంగీకరించండి ఈ కేసు విషయంలో వేగంగా స్పందించి చర్యలు తీసుకున్న హైదరాబాద్ సిటీ పోలీస్‌లకు అభినందనలు. చట్టానికి ఎవరూ అతీతులు కాదని ఇది తెలియజేస్తుంది. మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ ఇచ్చిన మాట ప్రకారం ఉమెన్స్ ప్రొటెక్షన్ సెల్‌ని వెంటనే సిద్ధం చేయాలని కోరుతున్నా. దానికంటూ ప్రత్యేకంగా సోషల్‌మీడియా ఖాతాలు ఏర్పాటు చేయండి. మన పరిశ్రమలోని మహిళలకు గళంగా నిలవండి. ఇబ్బందుల్లో ఉన్న మహిళల బాధను వింటామనే విషయాన్ని ప్రతి మహిళకు తెలియజేయండి. ఈ క్లిష్ట పరిస్థితుల్లో అండగా నిలబడిన మన పరిశ్రమ పెద్దలు, కో వర్కర్స్‌కు నా మద్దతు తెలియజేస్తున్నా. న్యాయం, గౌరవం అనేది మాటల్లో మాత్రమే కాకుండా చేతల్లోనూ చూపించే విధమైన సమాజాన్ని నిర్మిద్దాం. కూతురు, సోదరి, తల్లి.. ఇలా ప్రతి మహిళ కోసం ఈ పోరాటం. వారికి అన్యాయం జరగకుండా చూద్దాం" అని మనోజ్ పేర్కొన్నారు. అలాగే, మరో నటుడు నాగబాబు చేసిన ఓ ట్వీట్ ఇప్పుడు చర్చనీయాంశమైంది. ఆయన చేసిన ట్వీట్ జానీ భాషాని ఉద్దేశించినదే అని నెటిజనులు అనుకుంటున్నారు. ఇంతకీ ఆ ట్వీట్‌లో ఏముందంటే.. "తప్పు చేసిన వ్యక్తి చట్టపరంగా దోషిగా తేలనంతవరకూ.. ఆ వ్యక్తి తప్పు చేసినట్లు కాదు" అని సర్ విలియమ్ గ్యారో అనే రచయిత కొటేషన్‌ను నాగబాబు పోస్ట్ చేశారు.

కొత్త తేదీన కంగువ




సూర్య కథానాయకుడిగా నటిస్తున్న పాన్ ఇండియా చిత్రం 'కంగువ'. ఈ సినిమా కొత్త రిలీజ్ డేట్ ఖరారైంది. నవంబర్ 14న 'కంగువ'ను విడుదల చేస్తున్నారు. ఈ విషయాన్ని తెలుపుతూ యూనిట్ గురువారం ప్రత్యేక వీడియోను విడుదల చేసింది. శివ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో దిశాపటానీ, బాబీడియోల్ కీలకపాత్రలు పోషిస్తున్నారు. కేఈ జ్ఞానవేల్ రాజా, వంశీ, ప్రమోద్ నిర్మిస్తున్నారు.

గుండెను తాకే నాన్న పాట



సుధీర్‌బాబు కథానాయకుడిగా రూపొందుతున్న కుటుంబ కథా చిత్రం 'మా నాన్న సూపర్ హీరో'. అభిలాష్‌రెడ్డి కంకర దర్శకత్వంలో సునీల్ బలుసు నిర్మిస్తున్నారు. చిత్రబృందం గురువారం 'నాన్న' సాంగ్‌ను విడుదల చేసింది. తండ్రీ కొడుకుల మధ్య అనుబంధాన్ని ఆవిష్కరిస్తూ సాగే ఈ గీతానికి లక్ష్మీ ప్రియాంక సాహిత్యం అందించగా జై కృష్ణ స్వరపరిచారు. నజీరుద్దీన్ ఆలపించారు. ఆర్ణ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రంలో సాయిచంద్, ఆమని కీలకపాత్రలు పోషిస్తున్నారు. సినిమాటోగ్రఫీ: సమీర్ కల్యాణి



అనంత శూన్యం నుంచి ప్రారంభమై అన్నింటినీ తనలో ఇమడ్చుకున్న మహామనీషి అక్కినేని. తెలుగు అక్షరమాలలో మొదటి అక్షరంతో మొదలైన ఆయన పేరు మిగిలిన అక్షరాలకు ధైర్యాన్ని ఇవ్వడమే కాదు, ఆయన జీవితాన్ని ఒక అందమైన కావ్యంగా తీర్చిదిద్దింది. మహానటుడిగా నిలబెట్టింది. దైవం, అదృష్టాల కన్నా కృషినే నమ్మారు అక్కినేని. ఆయన శతజయంతి (సెప్టెంబర్ 20) సందర్భంగా పోస్టల్ డిపార్ట్‌మెంట్ ఒక ప్రత్యేక స్టాంప్ విడుదల చేస్తోంది.

జననం - 20-09-1924
మరణం - 22-01-2014



ఓ బాటసారి నిను మరువమోయి

భారతీయ చిత్ర పరిశ్రమలో ఒక శిఖరంలాంటి నటుడు అక్కినేని నాగేశ్వరరావు. 90 వసంతాల జీవితంలో 70 వసంతాలను అభినయ కళకు అర్పించిన అరుదైన నటుడు. రంగస్థలంపై ఆడవేషాలతో నటనను ఆరంభించి కాలక్రమంలో అభినయ కళాశాలగా, నట నిఘంటువుగా ఎదిగారాయన.

ప్రారంభంలో జానపద, పౌరాణిక చిత్రాల కథనాయకునిగా తన నటజీవితాన్ని ఆరంభించినప్పటికీ కాలక్రమంలో అనేకానేక ఆధ్యాత్మిక, సాంఘిక పాత్రల ద్వారా సమకాలీన జీవన సొబగులను అభినయించి సినీ మాధ్యమాన్ని జనజీవనంతో మమైకం చేసిన ప్రజానటుడు ఆయన.

వాల్మీకి, క్షేత్రయ్య, తుకారామ్, తెనాలి రామకృష్ణ, విప్రనారాయణ, జయదేవుడు, కబీరు, కాళిదాసు వంటి విభిన్న పాత్రలు పోషించి తనకు తానే సాటి అనిపించుకున్నారు. నటనకే పరిమితం అవకుండా నిర్మాణరంగంలోకి ప్రవేశించారు. నాటకాల రోజుల నుంచి తనకు ఎంతో అండగా నిలిచిన దుక్కిపాటి మధుసూదనరావుతో కలసి అన్నపూర్ణ పిక్చర్స్ పతాకంపై ఆణిముత్యాల లాంటి చిత్రాలు నిర్మించారు. దర్శకుడు ఆదుర్తి సుబ్బారావుతో కలసి చక్రవర్తి చిత్ర పతాకంపై 'సుడిగుండాలు', 'మరో ప్రపంచం' వంటి ప్రయోగాత్మక సినిమాలు తీశారు. ఆ తర్వాత అన్నపూర్ణ స్టూడియోస్ పతాకంపై ఎన్నో చిత్రాలు అందించారు.

స్వరాష్ట్రంలో చిత్ర పరిశ్రమ

తెలుగు చిత్ర పరిశ్రమ మదరాసు నగరం నుంచి హైదరాబాద్‌కు తరలి రావడానికి తొలి రోజుల్లో ఎంతో కృషి చేసిన వ్యక్తి అక్కినేని. 'నాతో సినిమా తీయాలనుకునే





నిర్మాతలు హైదరాబాద్‌కు రండి' అని కండీషన్ పెట్టి, దాని మీదే చివరి వరకూ నిలబడ్డారు అక్కినేని. ఆ రోజుల్లో భాగ్యనగరంలో చిత్ర నిర్మాణానికి అవసరమైన వసతులు అరకొరకుగానే ఉన్నా, వాటితోనే సరిపుచ్చుకుని అద్భుత చిత్రాలు తీయడానికి కారకులయ్యారు అక్కినేని.

మూడు పద్మాలూ ఆయనకే!

ఒక నటునిగా, నిర్మాతగా, స్టూడియో అధినేతగా, ఓ మహోన్నత వ్యక్తిగా అక్కినేని నాగేశ్వరరావు అందించిన విశిష్ట సేవలను గుర్తించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ తమ అధికార పరిధిలోని సమస్త సినీ ఘన పురస్కారాలను ఆయనకు కట్టబెట్టి పట్టాభిషేకాలు చేశాయి. మూడు పద్మాలు.. పద్మశ్రీ పద్మభూషణ్, పద్మవిభూషణ్ పొందిన ఏకైక నటుడు అక్కినేని. అలాగే ప్రతిష్ఠాత్మక దాదాసాహెబ్ ఫాల్కే అవార్డుతో తెలుగు వెలుగుల్ని హస్తినాపురం వరకూ ప్రసరింపచేసిన తొలి దక్షిణాది కథానాయకుడు అక్కినేని నాగేశ్వరరావు.

నటనకే అంకితమైన కుటుంబం

ఏయన్నార్‌తో పాటు ఆయన కుటుంబం కూడా చిత్రపరిశ్రమకే అంకితమైంది. నాగేశ్వరరావు పెద్ద కుమారుడు వెంకట్ నిర్మాతగా కొనసాగారు. రెండో కుమారుడు నాగార్జున నటుడిగా, ఆయన కుమారుడు నాగచైతన్య, అఖిల్ హీరోలుగా ఉన్నారు. అక్కినేని పెద్ద అల్లుడు సురేంద్ర నిర్మాత కాగా, ఆయన కుమారుడు సుమంత్ నటుడిగా, కుమార్తె సుప్రియ కూడా ఆర్టిస్టులుగా కొనసాగుతున్నారు. అన్నపూర్ణ స్టూడియో బాధ్యతల్ని సుప్రియ నిర్వర్తిస్తున్నారు. ఇక అక్కినేని చిన్న కుమార్తె సుశీల కూడా నిర్మాతగా ఉన్నారు. ఆమె కుమారుడు సుశాంత్ నటుడిగా కొనసాగుతున్నారు.



చివరి చిత్రం 'మనం'

ఒకే కుటుంబానికి చెందిన మూడు తరాల కథానాయకులు పృథ్వీరాజ్ కపూర్, రాజ్ కపూర్, రణధీర్ కపూర్ కలసి హిందీలో 'కల్ ఆజ్ ఔర్ కల్' (నిన్న నేడు రేపు) అనే చిత్రంలో కలిసి నటించారు. అది 1971లో విడుదలైంది. దాని తర్వాత మూడు తరాల కథానాయకులు కలిసి నటించిన చిత్రం 'మనం'. నాగేశ్వరరావు, నాగార్జున, నాగచైతన్య అందులో ప్రధాన పాత్రధారులు. అఖిల్ ఈ సినిమా పతాక సన్నివేశంలో కనిపిస్తారు. మూడు తరాలకు సంబంధించి ఆసక్తికరమైన కథను తయారు చేసి, విక్రమ్ కుమార్ దర్శకత్వం వహించారు.

తొలి సినిమా 'శ్రీసీతారామ జననం'

మొదటి చిత్రం 'శ్రీసీతారామ జననం'లో శ్రీరాముడి పాత్రను అక్కినేని పోషించారు. 1944లో విడుదలైన ఈ చిత్రానికి ఘంటసాల బలరామయ్య నిర్మాత, దర్శకుడు.



సాధారణంగా ప్రేక్షకులెప్పుడూ హీరో పాత్ర మరణించడాన్ని జీర్ణించుకోలేరు. కానీ, అక్కినేని నటించిన దేవదాసు, ప్రేమాభిషేకం సినిమాల్లో హీరో మరణించినా ప్రేక్షకులు వాటికి బ్రహ్మరథం పట్టారు. ప్రణయ భావాల్ని, విషాదాల్నీ పలికించడం ఎవరికైనా సులువే. కానీ, వైరాగ్యాన్నీ, వేదాంతాన్నీ కలగలిపి పలికించడం అంత సులువేం కాదు. కళ్లు ఏడుస్తుంటే, పెదాలు నవ్వడం ఏకకాలంలో జరగాలి మరి! అలాంటి కష్టసాధ్యమైన హావభావాల్ని అలవోకగా, అద్భుతంగా పండించిన అసామాన్యుడు అక్కినేని. అందుకే భగ్న ప్రేమికుడి పాత్రలకు ఆలంబనగా, తాగుబోతు పాత్రలకు చిరునామాగా నిలిచారు అక్కినేని

'స్వీయ లోపంబు లెరుగుట పెద్ద విద్య'.. ..అక్కినేని తరుచుగా చెప్పే మాట ఇది. చెప్పడమే కాదు ఆచరణలో కూడా చూపించారు. తన లోపాలను ఇతరులకంటే ముందు గ్రహించి, దానికి అనుగుణంగానే పాత్రలు ఎంపిక చేసుకోవడం అక్కినేని విజయరహస్యం. మనిషి అందగాడు కాదు, అరడుగుల ఆజానబాహు కాదు. మరో వైపు ఎన్టీఆర్ వంటి సర్వాంగ సుందరుడు, ఆజానుబాహుడు తన పోటీగా, సమవుజ్జీగా ఎదుగుతుండగా తన అనర్హతల లేమిని కప్పిపుచ్చుకుంటూ, తన మనోబలాన్ని పెంచుకుంటూ అక్కినేని సాగించిన ఆరోగ్యకరమైన వృత్తిపోటీ ఈ నాటి యువతకు ఆదర్శంగా నిలుస్తుందని చెప్పాలి

అక్కినేని పోషించిన దసరా బుల్లోడు పాత్ర ఒక సంచలనం. అతను టిప్‌టాప్‌గా రంగురంగుల బట్టలు వేస్తాడు. హీరోయిన్‌తో షికార్లు చేస్తాడు. 'పచ్చగడ్డి కోసేటి పడుచు పిల్లోయ్.. నీ పైటకొంగు జారిందే గడుసు పిల్లా' అని ఆమెని టీజ్ చేస్తాడు. డాన్సులు వేస్తాడు. తమ కుటుంబానికి అపకారం తలపెట్టిన దుష్టుల తాట వలిచేస్తాడు. ఆ పాత్రను సృష్టించింది వి.బి. రాజేంద్రప్రసాద్. ఆ సినిమాకి ఆయనే నిర్మాత, అంతేకాదు, ఆ సినిమాతోటే ఆయన దర్శకుడి అవతారమెత్తారు. అలా 'దసరా బుల్లోడు'గా అక్కినేని వీరంగం ఆడేశారు. ఆయన స్టెప్పుల్లో జనం స్టెప్పులేశారు. ఆ సినిమా నుంచే 'డాన్సింగ్ ఐకాన్'గా రూపు దాల్చారు.

అప్‌డేట్స్

చిత్రీకరణ షురూ



'దసరా' కలయిక మరోసారి కుదిరింది. నాని, దర్శకుడు శ్రీకాంత్ ఓదెల కలయికలో మరో చిత్రం రూపుదిద్దుకోనుంది. ఇటీవలే చిత్రీకరణ ప్రారంభించారు. ఈ విషయాన్ని శ్రీకాంత్ ఓదెల సోషల్ మీడియా వేదికగా ప్రకటించారు. ఎస్ఎల్‌వీ సినిమాస్ బేనర్‌పై సుధాకర్ చెరుకూరి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలు త్వరలో ప్రకటించనున్నారు.

సంపత్ నందితో శర్వా

శర్వానంద్ కథానాయకుడిగా కొత్త చిత్రం ఖరారైంది. 'శర్వా 38' వర్కింగ్ టైటిల్‌తో తెరకెక్కుతోన్న ఈ చిత్రానికి సంపత్ నంది దర్శకత్వం వహిస్తున్నారు. లక్ష్మీ రాధామోహన్ సమర్పణలో కె.కె రాధామోహన్ నిర్మిస్తున్నారు. ఈ విషయాన్ని తెలుపుతూ గురువారం మేకర్స్ అనౌన్స్‌మెంట్ పోస్టర్‌ను విడుదల చేశారు. శర్వా మునుపెన్నడూ చేయని పాత్రలో కనిపించనున్నారని యూనిట్ తెలిపింది. సంగీతం: భీమ్స్ సిసిరోలియో, సినిమాటోగ్రఫీ: సౌందర్ రాజన్ ఎస్



మరోసారి మెగాఫోన్



ధనుష్ తాను కీలకపాత్రలో నటిస్తూ, దర్శకత్వం వహించిన 'రాయన్' చిత్రం ప్రేక్షకులను అలరించింది. ఇప్పుడు మరోసారి ఆయన ఓ చిత్రంలో హీరోగా నటించడంతో పాటు మెగాఫోన్ పట్టారు. డాన్‌పిక్చర్స్, వండర్‌బార్ ఫిల్మ్స్ బేనర్‌పై ఆకాశ్ భాస్కరన్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి 'ఇడ్లీ కడై' అనే ఆసక్తికర టైటిల్‌ను మేకర్స్ ప్రకటించారు. ఈ సందర్భంగా ఇడ్లీ బండి దగ్గర పిల్లలు నిల్చున్న పోస్టర్‌ను విడుదల చేశారు. ధనుష్‌కు దర్శకుడిగా ఇది నాలుగో చిత్రం. జీవీ ప్రకాశ్ కుమార్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు. సినిమాటోగ్రఫీ: కిరణ్ కౌశిక్.

వారంలోగా తేల్చండి



కంగనా రనౌత్, మాజీ ప్రధాని ఇందిరా గాంధీ పాత్రలో నటించి.. స్వీయ దర్శకత్వంలో నిర్మించిన చిత్రం 'ఎమర్జెన్సీ'. సెన్సార్ చిక్కులతో చిత్రం విడుదల వాయిదా పడుతోంది. అయితే ఈ సినిమా సెన్సార్ సర్టిఫికేట్ విషయంలో వారంలోగా ఓ నిర్ణయానికి రావాలని బాంబే హైకోర్టు సెన్సార్ బోర్డును ఆదేశించింది. ఈ సినిమా సెప్టెంబర్ 6న విడుదల కావాల్సి ఉంది. అయితే ఈ చిత్రంలో సిక్కు వర్గాన్ని కించపరిచే సన్నివేశాలు ఉన్నాయి కాబట్టి సినిమా విడుదలను నిలిపివేయాలని కొన్ని సంస్థలు న్యాయస్థానాన్ని ఆశ్రయించాయి. దీనిపై విచారణ జరిపిన కోర్టు వారి వాదనలను పరిగణలోకి తీసుకోవాలని సెన్సార్ బోర్డుకు సూచించింది. మరోవైపు కంగన, చిత్ర నిర్మాణసంస్థ జీ ఎంటర్టైన్‌మెంట్స్ ఈ విషయమై బాంబే కోర్టును ఆశ్రయించగా, సెన్సార్ సర్టిఫికెట్ ఇవ్వమని.. సెన్సార్ బోర్డును ఆదేశించలేమని బాంబే హైకోర్టు తెలిపింది. ఈ క్రమంలోనే తాజా విచారణ అనంతరం వారంలోపు ఓ నిర్ణయానికి రావాలని బాంబే కోర్టు సెన్సార్ బోర్డుకు సూచించింది.



సీఎం చంద్రబాబునాయుడుకి చెక్కును అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి, కూతుళ్లు భవ్య, హారిక

సీఎం రిలీఫ్ ఫండ్‌కు రూ. 7 లక్షల విరాళం

తాడికొండ, సెప్టెంబరు 19 : ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నష్టపోయిన బాధితులను ఆదు కోవటానికి రూ. 7 లక్షల విరాళాన్ని సీఎం రిలీఫ్ ఫండ్‌కు అంద జేసినట్లు మాజీ ఎమ్మెల్యే, డాక్టర్ ఉండవల్లి శ్రీదేవి పేర్కొన్నారు. గురువారం రాష్ట్ర సచివాలయం సీఎం నారా చంద్రబాబునాయు డుని ఆమె తన కుమార్తెలు భవ్య, హారికలతో కలిసి ఈ చెక్కును అంద జేశారు. అనంతరం శ్రీదేవి మాట్లా డుతూ వరదల నుంచి విజయవాడ ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తర లించడమే కాకుండా వరద బాధితులకు సహాయ సహకారాలు అందించారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వరద బాధితులకు సహాయం చేయ టానికి ఎంతో మంది ముందుకు రావడం సంతోషదాయకం అన్నారు.

వరద బాధితులకు చేయూత



నారా లోకేశ్‌కు చెక్కును అందజేస్తున్న జెల్ది అనిల్ తదితరులు

గుంటూరు(తూర్పు), సెప్టెంబరు 19: వరద బాధితులకు టీ డీ పీ నాయకుడు జెల్ది అనిల్‌కుమార్ అండగా నిలబడ్డారు. గురువారం ఉండవల్లిలోని నివాసంలో విద్యా, ఐటీ శాఖ మంత్రి నారాలోకేష్‌కు రూ. 3 లక్షల చెక్కును అంద జేశారు. ఈ సందర్భంగా కష్టాల్లో ఉన్నవారిని ఆదుకునేందుకు తమ వంతు సాయం అందించిన జెల్ది అనిల్‌ను లోకేష్ ప్రత్యేకంగా అభిన ందించారు. కార్య క్రమంలో ఎస్ పబ్లికేషన్ నిర్వాహకులు శేషావలి, నేలటూరి దాసు పాల్గొన్నారు.

జాతీయస్థాయి టెన్నికాయిట్‌కు కావూరి హైస్కూల్ విద్యార్థి రాకేష్ మారుతి ఎంపిక



చెరుకుపల్లి, సెప్టెంబరు 19 : రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ బాలబాలికల టెన్నికాయిట్ టోర్న మెంట్‌కు కావూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థి అక్కల రాకేష్‌మారుతి బ్రహ్మారెడ్డి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైయినట్లు పాఠ శాల ప్రధానోపాధ్యాయుడు సిహెచ్ వనజాక్షి గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల 30 నుండి అక్టోబరు 5వ తేదీ వరకు జమ్మూకాశ్మీర్‌లో జరుగు జాతీయ స్థాయి పోటీలో పాల్గొంటాడని చెప్పారు. రాకేష్ మారుతికి శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులను, విద్యా కమిటీ చైర్మన్ పుష్పలతను ఉపాధ్యాయులు అభినందించారు.

అండగా ఉంటా .... ఆదుకుంటా

- ప్రజలతో మంత్రి నారా లోకేష్
- 33వ రోజు ప్రజాదర్బార్‌లో భారీగా విన్నపాలు

తాడేపల్లి, సెప్టెంబరు 19: ప్రజా సమ స్యల పరిష్కారమే ధ్యేయంగా ముం దుకు సాగుతున్న రాష్ట్ర మంత్రి, టీడీపీ యువ నేత నారా లోకేశ్ నిర్వహిస్తున్న ప్రజా దర్బార్‌కు భారీగా ప్రజలు విచ్చేసి అటు రాష్ట్ర వ్యాప్తంగా ఇటు స్థానికంగా వినతి పత్రాలు అందజేశారు. తమ బాధలు, సమస్యలను అర్జీల రూపంలో గురువారం ఆయనకు విన్నవించారు. ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించి, విజ్ఞప్తులు స్వీక రించిన లోకేశ్, వారి సమస్యలను త్వరగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

మంగళగిరి నియోజకవర్గం నుంచి విజ్ఞప్తులు

అనారోగ్యంతో బాధపడుతున్న తమ కుమారుడికి వైద్యసాయం అందించి ఆదుకోవాలని మంగళగిరి 12వవార్డుకు చెందిన తమ్మిశెట్టి రమణమ్మ మంత్రి లోకేశ్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. భర్త చనిపోయిన తాను కూలిపనులు చేసు కుంటూ ఇద్దరు కుమారులను పోషించుకుంటున్నానని, తన చిన్న కుమా రునికి గుండెల్లో నీరు చేరి అస్వస్థకు గురయ్యాడని కన్నీటిపర్యంతమైంది. వైద్య సాయం అందించాలని కోరగా ఆదుకుంటానని లోకేశ్ చెప్పారు. మతిస్థిమితం లేని కారణంగా తన కుమారుడు మూడు నెలల క్రితం తప్పిపోవడంతో అత నికి ఇచ్చే పెన్షన్ నిలిపివేశారని తిరిగి వచ్చిన కారణంగా పెన్షన్ పున రుద్ధరించాలని మంగళగిరి సాయినగర్‌కు చెందిన గుండా అన్నపూర్ణమ్మ విజ్ఞప్తి చేశారు. మంగళగిరి పానకాల లక్ష్మీ నరసింహ స్వామి 3,4 ఘాట్ రోడ్ మలుపులకు రిటైనింగ్ వాల్ నిర్మించాలని మంగళ గిరికి చెందిన వెనిగళ్ల ఉమాకాంతం, కేన్సర్‌తో బాధపడుతున్న తనకు పెన్షన్ మంజూరు చేసి ఆదుకోవాలని ఉండవల్లికి చెందిన సాలిక సాయమ్మ కోరారు. నిడమర్రు గ్రామం లో ఉన్న తన రెండు ఎకరాల భూమికి సీబీడీ విచారణ పేరుతో గత మూడే ళ్లుగా కౌలు నిలిపివేశారని, విచారణ చేసి కౌలు మంజూ రుతో పాటు ప్లాట్లు రిజిష్టరు చేసేలా చర్యలు తీసుకోవాలని రెడ్డి పద్మావతి కోరారు. ఈ మేరకు పరిశీలించి ఆదేశాలు జారీ చేస్తానని లోకేశ్ చెప్పారు.

రాష్ట్ర వ్యాప్తంగా వచ్చిన విజ్ఞప్తులు

నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ నియోజకవర్గం సద్దాం కాలనీ ఏల్ బేతల్ చర్చి స్థలం ఆక్రమించుకునేందుకు ప్రయత్నిస్తున్న వారిపై తగు చర్యలు తీసు కోవాలని పాస్టర్ పీటర్ విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం కేటాయించిన 15 సెంట్లలో చర్చి నిర్మించుకుని ప్రార్థనలు చేసుకుంటున్నామని ఎం.రమణబాబు, బీ. రమణ, వారి అనుచరులు దౌర్జన్యం చేసి చర్చిలో వస్తువులను ధ్వంసం చేశారని, చంపేస్తామని బెదిరిస్తున్నారని ఫిర్యాదు చేశారు. చర్చి స్థలాన్ని కాపాడడంతోపాటు తనకు ప్రాణ రక్షణ కల్పించాలని కోరగా, పరిశీలించి చర్యలు తీసుకుంటానని లోకేశ్ హామీ ఇచ్చారు. ఎన్టీఆర్ జిల్లా కవులూరుకు చెందిన చిన్న సన్నకారు రైతులు మంత్రి నారా లోకేశ్‌ను కలిశారు. బుడమేర కాలువ మీద ఉన్న తొమ్మిద్ర వాగుకు 2 వేల క్యూసెక్కుల సామర్థ్యం ఉందని, వర్షాకాలంలో వాగునీరు పొంగి పొలాలపైకి ప్రవహించడం వల్ల పంట నష్టపోతున్నామని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. పాలేరు రిజర్వాయర్ కింద సేకరించిన తమ 7.18 ఎకరాల భూమికి ఇస్తా మన్న నష్టపరిహారం ఇంత వరకు మంజూరు కాలేదని పరిశీలించి అందేలా చర్యలు తీసుకోవాలని ప్రకాశం జిల్లా తలకొండపాడుకు చెందిన రాయల ఆదిశేషయ్య విజ్ఞప్తి చేశారు. ఆర్‌డీవోకు చెప్పినా ఫలితం లేదన్నారు. టీటీడీ దేవస్థానంలో పని చేస్తున్న విష్ణుసారధి సొసైటీ డ్రైవర్లకు గత ప్రభుత్వం పీఆర్‌సీ ప్రకారం వేతనాలు చెల్లించకుండా అన్యాయం చేసిందని లడ్డూ, గుర్తింపుకార్డులు కూడా ఇవ్వకుండా కాలయాపన చేశారని లోకేశ్‌కు చెప్పారు. తగు చర్యలు తీసుకుంటామని లోకేశ్ హామీ ఇచ్చారు.



వృద్ధురాలితో ఆప్యాయంగా మాట్లాడుతున్న మంత్రి నారా లోకేశ్, మహిళ నుంచి వినతిపత్రం స్వీకరిస్తున్న చిత్రం

ఆలయంలో అక్రమాలపై సమగ్ర విచారణ జరపాలి : ఎమ్మెల్యే ధూళిపాళ్ల

పొన్నూరుటౌన్, సెప్టెంబరు 19 : పొన్నూరు పట్టణంలోని సాక్షి భావన్నారాయణ స్వామి ఆలయంలో గత వైసిపి ప్రభుత్వంలో జరిగిన అక్రమాలపై సమగ్ర విచారణ జరపాలని ఎమ్మెల్యే, సంగం డెయిరీ చైర్మన్ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ ఆదేశించారు. గురువారం సాక్షి భావన్నారాయణ స్వామి ఆలయాని ఆయన సందర్శించారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం ఆలయంలో పర్యటించారు. ఆలయానికి వచ్చిన భక్తులను పలకరించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వైసీపీ హయాంలో నిర్వహించిన కుంభాభిషే కానికి దేవాదాయ శాఖ అనుమతిపై అధికారులను ఆరా తీశారు. అయితే దేవాదాయ శాఖ నుంచి అనుమతి లేదని సమాధానం రావ డంతో మరి ప్రజల నుంచి నిధులు ఎలా వసూళు చేశారని, ఆ నిధుల వ్యయ వివరాలను నివేదిక రూపంలో అందజేయాలని ఆదేశించారు. కుంభాభిషేకానికి సంబంధించి ఆలయంలో ఏర్పాటు చేసిన శిలాఫలకంపై కూడా భక్తులు అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వెళ్లారు. దేవాలయ ప్రాంగణంలో పురపాలక సంఘం నిధులతో నిర్మించిన సీసీ రోడ్డు ఎవరి అనుమతితో నిర్మించారో వివరాలు ఇవ్వాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ఆలయంలో పనిచేస్తున్న కొందరి అర్చకులపై భక్తులు తీవ్ర ఆరోపణలు చేశారు. అర్చకుల ప్రవర్తనల వల్లన ఆల యానికి భక్తులు రాకుండా వెళ్లిపోతున్నారని, వచ్చిన భక్తులపై అర్చకులు వ్యవహరిస్తున్న తీరుతో ఆలయ ప్రాభవం తగ్గిపోతోందని భక్తులు ఆరోపించారు. సంబంధం లేని వ్యక్తులు ఆలయ వ్యవహారంలో తల దూర్చడం వల్లన ఆలయ ప్రతిష్ట దెబ్బతింటోందని చెప్పారు. ఆలయంలో పనిచేస్తున్న వంశపారంపర్య అర్చకుల వివరాలు, ప్రభుత్వ వేతనం పొందుతున్న అర్చకుల వివరాలను అందజేయాలని అధికారులను ఆదేశించారు. తక్షణమే ఆలయంలో జరుగుతున్న అరాచకాలను అక్రమాలను అరికట్టి సమగ్ర విచారణ జరపాలని అసిస్టెంట్ కమిషనర్ పానకాలరావును ఆదేశించారు. ఆంజనేయస్వామి ఆలయం పక్కన నిర్మించిన కళ్యాణ మండపం తాలూకు అనుమతలు వివరాలు, దాతల వివరాలు కూడా అందజేయాలని ఆదేశించారు. భక్తులను ఇబ్బందులకు గురి చేస్తే సహించే ప్రసక్తే లేదని ఎమ్మెల్యే హెచ్చరించారు.



భావన్నారాయణ స్వామి ఆలయంలో సిబ్బందిని ప్రశ్నిస్తున్న ఎమ్మెల్యే నరేంద్ర కుమార్

సెంటర్ ఫర్ ఎక్సలెన్స్, కృషి విజ్ఞాన కేంద్రం ఏర్పాటు చేయండి

- కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు ఎంపీ లావు వినతి



కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను కలిసి మాట్లాడుతున్న ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు

నరసరావుపేట కల్చరల్, సెప్టెంబర్,19: పల్నాడు జిల్లా వినుకొండ మండలం వెంకుపాలెంలో ఇండో - డచ్ అగ్రికల్చరల్ ప్రాజెక్ట్ కింద సెంటర్ ఫర్ ఎక్సలెన్స్‌ను నెలకొల్పాలని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను టీడీపీ ఫ్లోర్ లీడర్, నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు గురువారం ఢిల్లీలో కలిసి విన్నవించారు. వ్యవసాయ ఆధారిత పల్నాడులో రైతులకు మేలు కలిగేలా, పంట కోత అనం తరం ఎదురవుతున్న ఇబ్బందులని పరిష్కరించుకునేందుకుగాను కూరగాయలు, సుగంధ ద్రవ్యాలకు సంబంధించి ఇండో - డచ్ అగ్రికల్చర్ ప్రాజెక్టును నెలకొల్పాలని కోరారు. ఇందుకు వీలుగా వినుకొండ మండలం వెంకుపాలెంలో మంజూరు చేయాలని ఆయన వినతి పత్రం సమర్పించారు. ఈ ప్రాజెక్టు కోసం 25 ఎకరాల భూమి కూడా వెంకుపాలెంలో అందుబాటులో ఉందని, ప్రాజెక్టు గ్రౌండింగ్ చేశారని మంత్రికి ఎంపీ వివరించారు. ఈ ప్రాజెక్టు ఏర్పాటైతే పల్నాడు ప్రాంత రైతులకు మేలుజరగడమే కాక ఉత్పాదకతను పెంపొందించడం, పంట అనంతర నష్టాలను తగ్గించేందుకు వీలవుతుందని తెలిపారు. ఈ అభ్యర్థనలను పరిగణనలోకి తీసుకుని ప్రాజెక్టును మంజూరు చేయాలని కోరారు. రైతులకు మేలు జరిగేలా గురజాల మండలం జంగమహేశ్వరపురంలో అన్ని మౌలిక సదుపాయలతో కృషి విజ్ఞాన కేంద్రాన్ని మంజూరు చేయాలని కేంద్ర మంత్రిని కోరారు.



భేష్, వంద రోజులు.. వంద విజయాలు

- గురజాల ఎమ్మెల్యే యరపతినేని

పిడుగురాళ్ల, సెప్టెంబరు 19: కూటమి ప్రభుత్వం 100 రోజుల పాలన అభివృద్ధి, సంక్షేమాల దిశగా నడుస్తోందని గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు ప్రమాణస్వీకారం చేసి 100 రోజులు అవుతుందని తెలిపారు. రాష్ట్ర ఖజానాను జగన్ దివాళా తీయించినప్పటికీ, చంద్రబాబు వందరోజుల పాలనలో వందకు పైగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రారంభించి కొనసాగించడం జరుగుతోందని పేర్కొన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు పింఛన్లను ఒకేసారి వెయ్యి రూపాయలు పెంచి 1వ తేదీనే ఇంటివద్దనే పంపిణీ, బకాయిలు 3 వేలు కలిపి మొదటి నెలలోనే రూ.7 వేల పింఛన్‌ను 64 లక్షల మందికి పైగా ఇవ్వడం దేశ చరిత్రలోనే తొలిసారి అని పేర్కొన్నారు. నిరుద్యోగ యువతకు 16,437 ఉపాధ్యాయ నియామకాల మెగా డీఎస్సీకి ప్రకటన, 9 డీఎస్సీల ద్వారా 1996 నుండి నేటి వరకు చంద్రబాబు హయాంలో 2 లక్షల 32 వేల 179 మందికి ఉద్యోగ నియామకాలు జరిగాయని తెలిపారు. జగన్ ఐదేళ్ల పాలనలో ఒక్క డీఎస్సీ కూడా నిర్వహించకుండా యువతకు ద్రోహం చేశారని విమర్శించారు. పేదవాని ఆకలి తీర్చేందుకు 100కు పైగా అన్న క్యాంటీన్ల ఏర్పాటు, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేసి ప్రజల ఆస్తులకు రక్షణ కల్పించడం, డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణాలను రూ.5 లక్షల నుండి రూ.10 లక్షలకు పెంచడం, అమరావతికి ప్రధాని మోడీ రూ.15 వేల కోట్లు మంజూరు చేయడం, దేశ చరిత్రలోనే ఆగస్టు 23న స్వర్ణ గ్రామ పంచాయతి పేరిట ఒకేరోజు రాష్ట్ర వ్యాప్తంగా 13,326 పంచాయతీలలో గ్రామసభలు నిర్వహించడం ద్వారా 4,500 కోట్ల విలువైన ఉపాధి హామీ పథకం పనులకు తీర్మానాలు చేయడం వరల్డ్ రికార్డులో నమోదు చేశారని తెలిపారు. గ్రామ పంచాయతీల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని తెలిపారు.

వైసీపీ విలీన రాయబేరాల్లో జగన్

- ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు

వినుకొండ,సెప్టెంబరు19: రాష్ట్ర చరిత్రలోనే చెరగని సంక్షేమ సంతకం చేస్తున్న కూటమి ప్రభుత్వం వంద రోజుల పాలనతో వైసీపీ దిక్కుతోచని స్థితిలో పడిందని, కాంగ్రెస్ పార్టీలో విలీనం కావడం ఖాయంగా కనిపిస్తుందని ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. ఎమ్మెల్యే గురువారం విలేకరులతో మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధి మేళవింపుగా సాగుతున్న ప్రజాకర్షక పాలనతో ఇక పుట్టగతులు ఉండవనే వైసీపీ నేతలంతా పక్క పార్టీల వైపు చూస్తున్నారని విమర్శించారు. ఈ క్రమంలో పలువురు వైసీపీ నేతలు తమ సొంత గూటికి చేరేందుకు రంగం సిద్ధం చేసుకోగా వాళ్ళందరికంటే ముందుగా జగన్ కూడా అదే పనిలో విలీన రాయబేరాలలో బిజీగా ఉన్నారని విమర్శించారు. రాష్ట్రంలో పార్టీ ఓడిపోయిన దగ్గర నుండి బెంగళూరులో అదే పనిలో ఉన్నట్లు పక్కా సమాచారం ఉందన్నారు. ఇలా స్వయంగా పార్టీ అధ్యక్షుడే దిక్కులేని పరిస్థితులలో కాంగ్రెస్‌లో చేరాలని చూస్తుంటే ఆ పార్టీ నాయకులు ఏ పార్టీలో చేరాలో తెలియక సందిగ్ధంలో పడిపోయారన్నారు. టీడీపీ,బీజేపీ,జనసేన,కాంగ్రెస్ పార్టీలలో చేరేందుకు వైసీపీ నాయకులు ఏర్పాట్లు చేసుకుంటున్నారన్నారు. ఇక భవిష్యత్‌లో వైసీపీకి మనుగడ ఉండదని అన్నారు. ఏపీని దేశానికే ఆదర్శంగా కూటమి ప్రభుత్వం స్వర్ణాంధ్రప్రదేశ్‌గా తీర్చి దిద్దుతోందని, రానున్న పదిహేనేళ్లలో అద్భుతమైన రాష్ట్రంగా ఏపీ అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

8 నుంచి పద్య నాటిక, సాంఘిక నాటిక పోటీలు



పోటీల వివరాలను ప్రకటిస్తున్న సినీ రచయిత సాయిమాధవ్

తెనాలి అర్బన్, సెప్టెంబరు 19 : కళల కాణాచి, వేద గంగోత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అక్టోబరు 8న పద్య నాటకలు, సాంఘిక నాటక పోటీల ప్రదర్శన నిర్వహించనున్నారు. గురువారం సినీ రచయిత, కమిటీ సభ్యులు బుర్రా సాయిమాధవ్, కమిటీ సభ్యులు ప్రదర్శన వివరాలు వెల్లడించారు. స్థానిక తెనాలి రామకృష్ణ కవి కళాక్షేత్రంలో జరగనున్న ఈ ప్రదర్శనలు అక్టోబరు 12 వరకు కొనసాగుతాయన్నారు. 8న 'సంధ్య వెలుగు', 'మంత్రనగరి', 'చిగురు మేఘం', 9న 'అష్టమవసువు', 'స్వేచ్ఛ నేనేం చేసుకుంటాను', 'గురి తప్పిన వేట', 10న 'యుద్ధం', '27వ మైలురాయి', 'ఇది రహదారి కాదు', 'మా ఇంటిలో మహాభారతం', 11న 'చాందూ సూరజ్ ఇది అతని సంతకం', 'మతమా, మానవత్వమా', 'నా శత్రువు', 12న 'హరిలో రంగ హరి', 'రుతువు లేని కాలం' నాటికలు ప్రదర్శించనున్నారు. ప్రముఖుల పేరిట ఏర్పాటు చేసిన పురస్కారాలను ప్రదానం చేయనున్నారు. సమావేశంలో గోపరాజు విజయ్, చెరుకుమల్లి సింగారావు, అయినాల మల్లేశ్వరరావు, గరికపాటి సుబ్బారావు, బడుగు మోహనరావు, బొల్లిముంత కృష్ణ, హకీంజాని, వెంకటేష్, భవానీ పాల్గొన్నారు.

ఆగమపరీక్షలకు నేటితో ముగియనున్న దరఖాస్తుల గడువు

గుంటూరు(కార్పొరేషన్), సెప్టెంబర్ 19 : రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఆగమ పరీక్షలు-2024 దరఖాస్తు గడువు శుక్రవారంతో ముగుస్తుందని రాష్ట్ర దేవాదాయ శాఖ ఏడీసీ కే రామచంద్ర మోహన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 20తో దరఖాస్తు ఆన్‌లైన్ ప్రక్రియ ముగుస్తుందని, 40 సంవత్సరాలు నిండిన వారికి రాత పరీక్ష నుండి మినహాయింపు ఉందని తెలిపారు. దరఖాస్తుదారులు వంద రూపాయలు ఆన్‌లైన్‌లో చెల్లించి, వారి దరఖాస్తులను ఆన్‌లైన్‌లోనే అప్‌లోడ్ చేసుకోవాలని పేర్కొన్నారు.

కారంపూడిలో 1 కేజీ 250 గ్రాముల గంజాయి స్వాధీనం

కారంపూడి, సెప్టెంబరు 19: మండల కేంద్రమైన కారంపూడిలో గంజాయిని విక్రయిస్తున్న కాల్వ మహేష్ అనే వ్యక్తిని బుధవారం రాత్రి అదుపులోకి తీసుకున్నట్లు సీఐ టీవీ శ్రీనివాసరావు తెలిపారు. మహేష్‌ను విచారించగా తాను మాచర్ల పట్టణానికి చెందిన లక్ష్మీ శివనాగమణి వద్ద గంజాయిని తీసుకొచ్చినట్లు చెప్పడంతో, ఆమెను కూడా అదుపులోకి తీసుకున్నామని, వారివురి నుంచి 1 కేజీ 250 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. గురజాల సివిల్ కోర్టులో హాజరుపరుచగా న్యాయాధికారి కేవీవీ సత్యనారాయణ నిందితులకు 14 రోజుల రిమాండ్ విధించినట్లు తెలిపారు. కారంపూడిలో గంజాయి అధికంగా ఉందని తమ దృష్టికి వచ్చిందని, దీనిపై తమ సిబ్బందితో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని, గంజాయి విక్రయదారులందరినీ త్వరలోనే అదుపులోకి తీసుకుంటామని సీఐ చెప్పారు.

ఇంటి కప్పు కూలి వృద్ధురాలు దుర్మరణం

గుంటూరు, సెప్టెంబరు 19: ఇటీవల కురిసిన వర్షాలకు నానిపోయి ఉన్న పాత ఇల్లు కూలి ఓ వృద్ధురాలు దుర్మరణం పాలైన సంఘటన గుంటూరు, ఆర్.అగ్రహారంలోని అడపా బజారులో గురువారం జరిగింది. అడపా బజారుకు చెందిన అడపా సూరమ్మ (80), కుమా రుడు శ్రీనివాసరావుతో కలిసి తమ సొంత పాత ఇంట్లో నివసిస్తోంది. గురువారం ఉదయం ఇంటి పైకప్పు కుప్పకూలి పోయింది. అదే సమయంలో తల్లి, కుమారుడు అక్కడే ఉండటంతో పైకప్పుతో పాటు సిమెంటు పెళ్లలు వారిపై పడి తీవ్ర గాయాలపాలయ్యారు. స్థానికుల సమాచారంతో 108 అంబులెన్స్‌లో క్షతగ్రాతులను ప్రభుత్వాస్పత్రికి తరలించారు. తీవ్రగాయాలపాలైన సూరమ్మ చికిత్స పొందుతూ గం టల వ్యవధిలోనే మృతి చెందింది. శ్రీనివాసరావు కొద్దిపాటి గాయాలతో బయట పడ్డాడు. స్థానికంగా నివసిస్తున్న మాజీ కార్పొరేటర్ అడపా కాశీవిశ్వనాథ్ ఈ సంఘటన జరిగిన తీరును పరిశీలించారు. పశ్చిమ తహశీల్దార్ ఫణీంద్రబాబుకు సమాచారం అం దించారు. తహశీల్దార్ సంఘటనా ప్రదేశానికి చేరుకొని ప్రమాదం జరిగిన తీరును పరిశీలించి వివరాలు నమోదు చేసుకున్నారు. పోస్టు మార్టం అనంతరం సూరమ్మ భౌతిక కాయానికి అంత్యక్రియలు నిర్వహించారు.



మృతురాలు సూరమ్మ

నిందితుల అరెస్టు - బంగారం స్వాధీనం



నిందితులను చూపిస్తున్న డీఎస్పీ హనుమంతరావు, సీఐ సురేష్

సత్తెనపల్లి, సెప్టెంబరు 19 : ఒంటరి, వృద్ధ మహిళల నగదు దోపిడీ కేసుల్లో నింది తులను అరెస్టు చేసి వారి వద్ద నుంచి బం గారు ఆభర ణాలు స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ హనుమంతరావు తెలిపారు. గురువారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బెల్లంకొండ మండలం నాగిరెడ్డి పాలెంకు చెందిన బత్తుల సిసింద్రి, బండారు వీర బ్రహ్మం, ఉస్తెల దావీదులు ముఠాగా ఏర్పడ్డారు. నాగిరెడ్డిపాలెంలో వృద్ధ మహిళపై కత్తితో దాడి చేసి 25 గ్రాముల బంగారు గొలుసును దోచుకు వెళ్ళారని, నకరికల్లు మండలం నరసింగపాడులో పొలంలో గేదెలను మేపుతున్న ఒంటరి మహిళ వద్దకు వచ్చి కత్తితో బెదిరించి 36 గ్రాముల బంగారపు నాను తాడును దొంగిలించుకు వెళ్ళారని,గుండ్లపల్లిలో పొలంలో గడ్డి కోసు కుంటున్న మహిళ వద్దకు వెళ్ళి కత్తితో బెదిరించి 23 గ్రాముల బంగారు నాను తాడును దోచుకు వెళ్లిన ఘటనల గురించి ఆయన వివరించారు. నిందితుల నుంచి కత్తి, మోటారు సైకిల్, మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. జిల్లా ఎస్పీ కే శ్రీనివాసరావు ఆదేశాల మేరకు పెద కూరపాడు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పీ సురేష్, బెల్లంకొండ ఎస్‌ఐలు రాజాల పర్యవేక్షణలో ఈ ముగ్గురిని అరెస్టు చేసి నగలను స్వాధీనం చేసుకోవటం జరిగిందన్నారు. నిందితులను కోర్టులో హాజరు పరచగా న్యాయమూర్తి రిమాండ్ విధించారని ఆయన తెలిపారు.

రైలు నుండి జారిపడి వ్యక్తి మృతి

తెనాలి క్రైం, సెప్టెంబరు 19 : రైలు నుండి జారి పడి గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందినట్లు తెనాలి జీఆర్‌పీ ఎస్ఐ జీ.వెంకటాద్రి గురువారం తెలిపారు. తెనాలి-విజయవాడ ప్రధాన రైలు మార్గంలో కొలకలూరు-దుగ్గిరాల రైల్వే స్టేషన్స్ మధ్య గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం ఉందన్న సమాచారంతో వెళ్లి పరిశీలించగా 30-35 సంవత్సరాల వయసు గల వ్యక్తి రైలు నుండి జారి పడి మృతి చెందినట్లు గుర్తించినట్లు చెప్పారు. మృతుడి శరీరంపై సిమెంట్ రంగు ప్యాంటు, బిస్కెట్ కలర్ టీషర్ట్ ఉన్నాయి. మృతుడికి సంబంధించి ఎలాంటి వ్యక్తిగత ఆధారాలు లభించకపోవడంతో కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం తెనాలి ప్రభుత్వ వైద్యశాలకి తరలించినట్లు ఎస్‌ఐ తెలిపారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

- విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.5.45
- నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్	121, 129,140
చికెన్ విత్ స్కిన్	228.00
చికెన్ స్కిన్ లెస్	238.00

మంగాపురం క్యాంప్‌లో వాటర్ ట్యాంక్ పంపు ఆపరేటర్

తమ్మినేడి ఆదిలక్ష్మి ఆదర్శనీయం

పిడుగురాళ్ల, సెప్టెంబరు 19: పల్నాడు జిల్లా పిడుగురాళ్ల మండలంలోని మంగాపురం క్యాంప్‌లో గ్రామ పంచాయతీ వాటర్ ట్యాంక్ పంపు ఆపరేటర్‌గా పనిచేస్తున్న తమ్మినేడి ఆదిలక్ష్మి అందరికీ ఆదర్శంగా నిలుస్తోంది. గత దశాబ్దకాలంగా గ్రామంలోని ప్రజల ఆరోగ్యాన్ని కాపా డటంలో ఆమె ప్రముఖ పాత్ర పోషిస్తోంది. కుటుంబ పోషణ కోసం బరు వైన బాధ్యతలను ఆమె నిర్వర్తిస్తోంది. మునుపటి వరకు నీటిని శుద్ధి చేసేందుకు కేవలం క్లోరిన్ మాత్రమే కలిపేవారు. అందుకోసం ఆదిలక్ష్మి చాలా ప్రయాస పడాల్సి వచ్చేది. అయితే, ఇప్పుడు సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించి పని చేస్తున్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన డివైజర్ యంత్రాన్ని చక్కగా వినియోగిస్తూ నీటి శుద్ధీకరణ ప్రక్రియను తూ.చా. తప్పకుండా పాటిస్తున్నారు. దీంతో మంగాపురం క్యాంపులోని 80 శాతంకు పైగా ప్రజలు తాగునీటికి శుద్ధిచేసిన వాటర్ ట్యాంక్ నీటినే వాడుతున్నారు. విధుల్లో ఎంతో శ్రద్ధ చూపుతున్న ఆదిలక్ష్మికి మంచిగుర్తింపు వచ్చింది. ఎలా అంటే.. ఆమె శ్రద్ధను గమనించిన గ్రామీణ నీటి సరఫరాశాఖ విభాగం మంగళవారం ఢిల్లీలో సెమినార్‌ను ఏర్పాటు చేసింది. ఈ సెమినార్‌కు రాష్ట్రం తరపున ఆదిలక్ష్మి ఒక్కరే హాజరయ్యారు. వాటర్ ట్యాంక్ పంపు ఆపరేటర్‌గా పనిచేస్తూనే ఆదిలక్ష్మి తీరిక వేళల్లో పొలం పనులు, పొదుపు సంఘం మహిళగా వుంటూ గ్రామంలో నీటి శుద్ధీకరణపై అవగాహన కల్పిం చేందుకు తన వంతు కృషి చేస్తోంది.మధ్యప్రదేశ్ నుండి స్వప్న అనే ఆశ కార్యకర్త, రాజస్థాన్ నుండి సర్పంచ్ సీతారామ్ హాజరయ్యారని ఆదిలక్ష్మి తెలిపారు.



ఢిల్లీ సెమినార్‌లో మాట్లాడుతున్న తమ్మినేడి ఆదిలక్ష్మి

అన్ని గ్రామాల్లో అవగాహన కల్పిస్తా

ప్రభుత్వ అధికారులు ఆదేశిస్తూ అన్ని గ్రామాల్లో డివైజర్ యంత్రం ద్వారా నీటిని క్లోరినేషన్ చేసే విధానంపై అవగాహన కల్పిస్తానని ఆదిలక్ష్మి చెప్పారు. గత పద్దెనిమిదేళ్లుగా తమ గ్రామంలో పంపు ఆపరేటర్‌గా సేవే పరమావధిగా పనిచేస్తున్నానని, రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఏపీ నుండి ఢిల్లీలో జరిగిన నీటి శుద్ధీకరణపై జరిగిన సెమినార్‌కు హాజరు కావడం మరింత అవగాహన కలిగిందని చెప్పారు.



మంగాపురం క్యాంప్‌లో పంపు ఆన్‌చేస్తున్న ఆదిలక్ష్మి

51,876 మిర్చి టిక్కీల అమ్మకం

గుంటూరు, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి): మిర్చియార్డుకు గురువారం 54,260 మిర్చి టిక్కీలు విక్రయానికి రాగా ముందురోజు నిల్వ ఉన్న వాటితో కలిపి 51,876 అమ్మకం జరిగినట్లు గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉన్నతశ్రేణి కార్యదర్శి ఐ.వెంకటేశ్వరరెడ్డి తెలిపారు. ఇంకా యార్డు ఆవరణలో 23,459 మిర్చి టిక్కీలు నిల్వ ఉన్నట్లు పేర్కొన్నారు. వివిధ రకాల మిరపకాయలకు ధరలు ఈ కింది విధంగా నమోదయ్యాయి. .

వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర	వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర
నాన్ ఏసీ కామన్ వెరైటీ			ఏసీ కామన్ వెరైటీ		
334	8000	17200	334	9000	16000
నెంబరు.5	8500	14000	నెంబరు. 5	10100	16000
273	12500	14000	273	12500	14000
341	8000	17000	341	10000	16000
4884	14000	16000	4884	9000	15300
సూపర్ 10	--	--	సూపర్ 10	--	--
నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ			ఏసీ స్పెషల్ వెరైటీ		
తేజ	8000	18700	తేజ	9000	18600
బ్యాడిగి	8000	16000	బ్యాడిగి	9000	15500
దేవనూరు డీలక్స్	8500	14500	దేవనూరు డీలక్స్	10000	16000
తెల్లకాయలు	4500	12000	తెల్లకాయలు	5500	11000

పిటిచానల్, లాక్‌లను పరిశీలించిన టీడీపీ నాయకులు



లాకులను పరిశీలిస్తున్న టీడీపీ మండల నాయకులు

బాపట్లరూరల్, సెప్టెంబరు 19: బాపట్ల మండలంలో నరసాయపాలెం, కంకటపాలెం గ్రామాల్లో ఉన్న పూండ్ల ఛానల్, వెస్ట్ బాపట్ల ఛానల్‌ను గురువారం ఎమ్మెల్యే నరేంద్రవర్మ ఆదేశాల మేరకు బాపట్ల మండల అధ్యక్షుడు ముక్కామల సాంబశివరావు, నాయకులు కలిసి పరిశీలించారు. నరసాయపాలెం లాక్‌లను పరిశీలించిన అనంతరం కంకటపాలెం, నరసాయపాలెం, జమ్ములపాలెం రైతులతో ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించి రైతుల సమస్యలను తెలుసుకొని ఇరిగేషన్ ఏఈలు బాషా, సాంబశివరావులకు తెలియజేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు చెన్నుపాటి కిషోర్, ఆచంట అమరేష్, రాజేష్, పూండ్ల పార్టీ అధ్యక్షుడు మాణిక్యారావు, నరసాయపాలెం అధ్యక్షుడు దినేష్, కామేపల్లి కృషిబాబు, అప్పసాని మహేంద్ర, ఆచంట శ్రీను, పోతురాజు తదితరులు పాల్గొన్నారు.

గణనాథుడికి మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ పూజలు



కొత్తబస్టాండ్ కూడలిలో వినాయక విగ్రహానికి పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్సీ, బీజేపీ నాయకుడు అన్నం సతీష్ ప్రభాకర్

బాపట్ల, సెప్టెంబరు 19 : పట్టణంలోని కొత్తబస్టాండ్ కూడలిలో పెద్ది సుబ్రహ్మణ్యం బ్రదర్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపం వద్ద వినాయక విగ్రహాలకు మాజీ ఎమ్మెల్సీ, బీజేపీ నాయకుడు అన్నం సతీష్ ప్రభాకర్ పూజలు నిర్వహించారు. ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో నిర్వాహకులు పెద్ది సుబ్రహ్మణ్యం, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

నేడు వెల్లటూరులో 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమం

భట్టిప్రోలు (కొల్లూరు), సెప్టెంబరు 19 : ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహిస్తున్నట్లు టీడీపీ నాయకులు గురువారం తెలిపారు. మండల పరిధిలోని వెల్లటూరులో మధ్యాహ్నం 3 గంటలకు జరిగే కార్యక్రమంలో ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు పాల్గొంటారన్నారు. టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

హైకోర్టు ఏపీపీగా సుబ్రహ్మణ్యం నియామకం

కొల్లూరు, సెప్టెంబరు 19 : మండల పరిధిలోని పెసర్లంక గ్రామానికి చెందిన సనకా సుబ్రహ్మణ్యం ఏపీ హైకోర్టు అసిస్టెంట్ ప్రభుత్వ న్యాయవాదిగా గురువారం నియమితులయ్యారు. తమ గ్రామానికి చెందిన వ్యక్తి హైకోర్టు ఏజీపీగా బాధ్యతలు చేపట్టడంతో గ్రామస్థులు ఆయనను అభినందించారు.

వంద రోజుల పాలన భవిష్యత్తుకు భరోసాగా నిలుస్తుంది

● సంగం డెయిరీ మాజీ చైర్మన్ కొల్లా వీరయ్యచౌదరి

బాపట్ల, సెప్టెంబరు 19 : రాష్ట్రంలో 100 రోజుల పాలన భవిష్యత్తుకు భరోసాగా నిలుస్తుదని సంగం డెయిరీ మాజీ చైర్మన్ కొల్లా వీరయ్యచౌదరి పేర్కొన్నారు. గత ప్రభుత్వం ఖజాన ఖాళీ చేసి రాష్ట్రాన్ని అప్పులు కుప్పగా మార్చినా చంద్రబాబు కూటమి ప్రభుత్వం 100రోజుల్లోనే ప్రభుత్వ ఉద్యోగులకు 1వ తేదీన జీతాలు, పేదలందరికి పెంచిన పెన్షన్‌లు ఇస్తుందన్నారు. వలంటీర్లు లేకుండానే ఇంటింటికెళ్లి పెన్షన్‌లివ్వటంపై ప్రజల్లో హర్షం వ్యక్తమౌతుందన్నారు.

విశ్రాంత సైనికులకు ప్రత్యేక కార్పొరేషన్ హర్షణీయం

● సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు తాండ్ర సాంబశివరావు

బాపట్ల, సెప్టెంబరు 19: విశ్రాంత సైనికులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు హర్షణీయమని సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు తాండ్ర సాంబశివరావు. పేర్కొన్నారు. స్థానిక సంఘ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశానికి సాంబశివరావు అధ్యక్షత వహించి మాట్లాడుతూ రాష్ట్రంలో మొట్టమొదటిసారి కూటమి ప్రభుత్వం విశ్రాంత సైనికుల కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేసి క్యాబినెట్ ఆమోదం తెలపడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. ఈ నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌లకు, యువగళ యాత్ర ద్వారా సమస్యలు తెలుసుకున్న లోకేశ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

హరితా రిసార్ట్స్ వద్ద ఆటోల పార్కింగ్ నిషేధం

● రూరల్ సీఐ కె.గంగాధరరావు

బాపట్ల రూరల్, సెప్టెంబరు 19 : బాపట్ల సూర్యలంక తీరం హరితా రిసార్ట్స్ వద్ద ఆటోలను పార్కింగ్ చేయరాదని అలా చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని రూరల్ సీఐ కె.గంగాధరరావు అన్నారు. గురువారం విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ సూర్యలంక తీరానికి వెళ్లే ఆటోలు టోల్‌గేటు ముందు పార్కింగ్ చేసుకోవాలని అలాకాకుండా తీరం సమీపంలో ఆటోలు పార్కింగ్ చేసుకుంటూ పర్యాటకులకు ఇబ్బంది కలిగిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించరాదన్నారు.

ఐహెచ్‌ఐపీపై శిక్షణ

బాపట్ల, సెప్టెంబరు 19: జిల్లా పరిధిలోని ప్రైవేట్ ఆస్పత్రుల వైద్యులకు ఏరియా వైద్యశాలలోని సమావేశ మందిరంలో గురువారం ఐహెచ్‌ఐపీపై శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఐహెచ్‌ఐపీ ఆవశ్యకత, సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. వ్యాధులు ప్రబలకుండా ప్రత్యేక దృష్టి సారించి అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా ఇమ్యూనైజేస్ అధికారి డాక్టర్ టి.వెంకటేశ్వర్లు, డాక్టర్ రోహిణి రత్నశ్రీ, ఎన్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ రెవెన్యూ ఆఫీసర్‌గా జబ్బార్

బాపట్ల, సెప్టెంబరు 19 : మున్సిపల్ రెవెన్యూ ఆఫీసర్‌గా అబ్దుల్ జబ్బార్ గురువారం బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుతం ఇక్కడ పనిచేస్తున్న సుబ్బారావును చిలకలూరిపేట బదిలీ చేయటంతో ఆయన స్థానంలో నరసరావుపేట ఆర్‌వోగా పనిచేస్తున్న జబ్బార్‌ను ఇక్కడ నియమించారు. స్థానికుడిగా గతంలో ఇక్కడ చేసిన అనుభవంతో పురపాలక సంఘ ఆదాయం పెంచే విధంగా కృషి చేస్తానని జబ్బార్ ఈ సందర్భంగా తెలిపారు.

రైలు కిందపడి ప్రైవేట్ టీచర్ మృతి

బాపట్ల, సెప్టెంబరు 19 : పట్టణంలోని మల్లికార్జున బృందావన కాలనీకి చెందిన ప్రైవేట్ టీచర్ పొట్లూరి చెన్నమ్మ (35) గురువారం రైలు కిందపడి మృతి చెందింది. మృతురాలి భర్త ప్రసాద్ పెయింటింగ్ పనిచేస్తుంటాడు. వీరికి ముగ్గురు సంతానం. ప్రమాదానికి గల కారణాలు తెలియరాలేదు. సంఘటన గురించి తెలుసుకున్న రైల్వే పోలీసులు మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం ఏరియా వైద్యశాలకు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బాపట్ల వార్తలు

◆ బాపట్ల ◆ వేమూరు ◆ రేపల్లె

జగనన్నకాలనీలో రహదారులు బురదమయం

● లబ్ధిదారుల రాకపోకలకు తీవ్ర ఆటంకం



18వ వార్డులోని జగనన్నకాలనీలో బురదమయంగా మారిన రహదారులు

రేపల్లె, సెప్టెంబరు 19: జగనన్న కాలనీల్లో మౌలిక వసతులు కల్పించడంలో గత వైసీపీ ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందింది. రేపల్లె పట్టణంలోని 18వ వార్డులో జగనన్న కాలనీ 60ఎకరాల విస్తీర్ణంలో 2134 గృహాలు మంజూరు కాగా వాటిల్లో 1100 ఇళ్లు పూర్తయ్యాయి. మిగతావి 770 గృహాలు బేసిమెంట్ లెవల్లో వెంటర్స్ ల్యాట్ పిల్లర్స్ లెవల్లో పనులకు బిల్లులు రాక నిలిచిపోయాయి. నిర్మించిన గృహాల్లో లబ్ధిదారులు ఇప్పటికే గృహాల్లో నివాసం ఉంటున్నారు. ఇటీవల కురిసిన వర్షాల కారణంగా రహదారులన్నీ బురదమయంగా మారాయి. డ్రెయినేజీలు లేకపోవటంతో రోడ్లపైనే నిలవడంతో రాకపోకలకు తీవ్ర ఆటంకంగా మారాయి. గృహాల చుట్టూ పిచ్చిమొక్కలు పెరిగి ఇటీవల కురిసిన వర్షానికి కాలనీ చుట్టూ నిలిచిన నీరు బయటకు పోయే మార్గం లేక గృహాల చుట్టూనే నిలిచి ఉన్నాయి. దీనికి తోడు దోమలు విపరీతంగా పెరిగిపోయి తద్వారా అంటు వ్యాధుల బారిన పడుతున్నామన్నారు. రహదారులన్నీ భారీ స్థాయిలో గుంతలు ఏర్పడి రాకపోకలకు తీవ్ర ఆటంకంగా మారాయి. చిన్నపాటి వర్షం పడిన రహదారుల వెంట ప్రయాణించాలంటే నానా ఇబ్బందులు పడాల్సి వస్తుంది. లోతట్టు ప్రాంతాల్లో జగనన్న కాలనీ ఏర్పాటు చేయడంతో ఈ పరిస్థితి నెలకొందని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నూతన ప్రభుత్వం దృష్టి సారించి రహదారులను నిర్మించాలంటూ కాలనీవాసులు కోరుతున్నారు.

బాపట్ల జిల్లా విజన్‌కు ప్రణాళిక సిద్ధం చేయాలి : కలెక్టర్



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ జె.వెంకటమురళి

బాపట్ల, సెప్టెంబరు 19 : స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా బాపట్ల జిల్లా విజన్ కోసం అధికారులు ప్రణాళిక సిద్ధం చేయాలని కలెక్టర్ జె.వెంకటమురళి తెలిపారు. రూపొందించే విజన్ డాక్యుమెంట్ ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ఈ విషయమై గురువారం రాష్ట్ర చీఫ్‌సెక్రటరి నీరబ్ కుమార్ వీక్షణ సమావేశం నిర్వహించారు. సమావేశానికి కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ ప్రఖర్‌జైన్ హాజరయ్యారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ప్రణాళికలో ప్రజల సూచనలు, సలహాలు స్వీకరించాలన్నారు. ప్రజాసంబంధమైన వార్షిక ప్రణాళిక ఉండాలన్నారు. ప్రజలు భాగస్వాములయ్యేందుకు క్యూఆర్‌కోడ్ అందుబాటులోకి తెస్తామన్నారు. రైల్వేస్టేషన్, బస్టాండ్, ప్రభుత్వ కార్యాలయాలు తదితర ముఖ్యసెంటర్లలో క్యూఆర్‌కోడ్ ఉంచుతామన్నారు. స్కాన్ చేయగానే ప్రజల అభిప్రాయాలను పొందపరవచ్చునన్నారు. అన్ని కళాశాల్లోని విద్యార్థులకు విజన్ డాక్యుమెంట్ అందేలా చూడాలన్నారు. తదుపరి విద్యార్థులకు క్విజ్, వక్తృత్వ పోటీలు నిర్వహించాలన్నారు. సాంకేతిక రంగంపై అవగాహన లేని వారి కోసం అన్ని ఎంపీడీవో కార్యాలయాల్లో డ్రాప్‌బాక్స్‌లు ఉంచాలన్నారు. ఈనెల 31వ తేదిలోగా గ్రామ, వార్డు, సభలు నిర్వహించి మండలస్థాయిలో విజన్ డాక్యుమెంట్ రూపొందించాలన్నారు. అక్టోబరు 15వ తేదీ నాటికి జిల్లా స్థాయిలో డాక్యుమెంటరి పూర్తి చేయాలని ఆదేశించారు. బాపట్ల జిల్లాలో తీరప్రాంతం అభివృద్ధిపై ప్రణాళిక ఉండాలని కలెక్టర్ చెప్పారు. ఆక్వా, వ్యవసాయ, పర్యాటక రంగాలపై సమగ్రప్రణాళిక ఉండాలని సూచించారు. పురుగుమదులు లేని వ్యవసాయోత్పత్తుల సాగుకు ప్రాధాన్యతనివ్వాలన్నారు. సమావేశంలో డీఆర్‌వో సత్తిబాబు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ముంపు జిల్లాగా గుర్తించి ఉపశమనం ప్రకటించారు

రెవెన్యూశాఖ (విపత్తుల నిర్వాహణ)వారు బాపట్ల జిల్లాను ప్రకృతి వైపరీత్యంకు గురైన జిల్లాగా గుర్తించి ఉపశమనం ప్రకటించారని కలెక్టర్ తెలిపారు. ఈ విషయమై గురువారం ఆయన మాట్లాడుతూ జీవో ఎం.ఎస్ నెంబరు 12 ద్వారా 18-9-2024న బాపట్ల జిల్లాను ప్రకృతి వైపరీత్యంకు గురైన జిల్లాగా ప్రకటించారన్నారు. ఇటీవల సంభవించిన వరదలు, భారీవర్షాలతో రాష్ట్రంలోని విజయనగరం, ఏఎస్‌ఆర్, కాకినాడ, ఏలూరు, పశ్చిమగోదావరి, కృష్ణా, గుంటూరు, బాపట్ల, పల్నాడుజిల్లాలు ప్రకృతి ప్రకోపానికి గురై అతలాకుతలమైనాయన్నారు. తద్వారా జరిగిన నష్టాన్ని ఆయా జిల్లాల కలెక్టర్‌లు డీసీసీ నందు ప్రస్తావించినప్పుడు ప్రభుత్వం వారు నష్టాన్ని స్వయంగా పరిశీలించి పై జిల్లాలను ప్రకృతి వైపరీత్యాలకు గురైన జిల్లాలుగా ప్రకటించారని కలెక్టర్ వివరించారు.

ప్రజాసమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం కృషి

● ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ



వరద బాధితుల కోసం ఏర్పాటు చేసిన దుప్పట్లను ప్రారంభిస్తున్న వేగేశన

కర్లపాలెం, సెప్టెంబరు 19 : ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. కర్లపాలెంలోని పార్టీ కార్యాలయంలో ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు గురువారం నరేంద్రవర్మ సమావేశం నిర్వహించారు. అన్నిశాఖల అధికారులు ప్రజాసమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పని చేయాలని ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తే సహించేదిలేదని నరేంద్ర వర్మ ఈ సందర్భంగా తెలిపారు. దమ్మనవారిపాలెం నుంచి యాజలి వచ్చే రహదారికిరువైపుల ఉన్న చెట్లను తొలగించాలని, తెనాలి డ్రెయిన్ పై గల బండ్లమ్మ ఎత్తిపోతల పథకానికి 24గంటలు విద్యుత్ సరఫరా చేయాలని గ్రామస్థులు అభ్యర్థించారు. పలు గ్రామాల నుంచి సమస్యలపై ఎమ్మెల్యేకి వినతిపత్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు నామన వెంకటశివన్నారాయణ, మండలాధ్యక్షుడు గొట్టిపాటి శ్రీకృష్ణ, ఉపాధ్యక్షుడు చిలకల సురేంద్రబాబు, తహసీల్దార్ వెంకటరత్నం, ఇన్‌చార్జి ఎంపీడీవో ఏలీషాబాబు, విద్యుత్ ఏఈ యల్లావుల కోటేశ్వరరావు, ఏపీఎం శ్రీనివాసరెడ్డి, టీడీపీ నాయకులు ఏపూరి భూపతిరావు, జడ్పీటీసీ పిట్ల వేణుగోపాలరెడ్డి, మాజీ సర్పంచ్ బొద్దుకూరి విజయ, ఉపసర్పంచ్, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితుల కోసం దుప్పట్లు

కర్లపాలెం, సెప్టెంబరు 19: వరద బాధితుల కోసం కర్లపాలెంలోని అబ్దుల్ కలాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో దుప్పట్లను ఏర్పాటు చేయగా నరేంద్రవర్మ బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో అబ్దుల్ కలాం ఫౌండేషన్ ఛైర్మన్ పఠాన్ అహ్మద్‌బాషా, మాజీ సర్పంచ్ బొద్దుకూరి విజయ, తదితరులు పాల్గొన్నారు.

వినాయకుడికి వేగేశన పూజలు

బాపట్ల, సెప్టెంబరు 19 : వినాయక చవితి వేడుకల్లో భాగంగా చీలురోడ్డు సెంటర్లో నిర్వహిస్తున్న ఉత్సవాల్లో ఎమ్మెల్యే నరేంద్రవర్మ పాల్గొన్నారు. నిర్వాహకులు పెద్ది సుబ్రహ్మణ్యం, టీడీపీ, జనసేన నాయకులతో కలిసి స్వామికి పూజలు నిర్వహించారు. జనసేన సమన్వయకర్త వెంకట శివన్నారాయణ, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

బాధితులను ఆదుకోవాలని సీఎంకు ఎమ్మెల్యే వినతి

బాపట్ల, సెప్టెంబరు 19 : వరద బాధితులను ఆదుకోవాలని, బాపట్ల నియోజకవర్గాన్ని ప్రగతిపథంలో నిలిపేందుకు సహకరించాలని కోరుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు ఎమ్మెల్యే నరేంద్ర వర్మ వినతిపత్రం అందజేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబును గురువారం కలిసిన ఎమ్మెల్యే పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. తుఫాన్ ప్రభావంతో నియోజకవర్గంలో వేలాది ఎకరాల్లో పంట నష్టం వాటిల్లిందని రైతులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

నేడు కూటమి నాయకులతో ఎమ్మెల్యే సమావేశం

పిట్టలవానిపాలెం, సెప్టెంబరు 19: పిట్టలవానిపాలెం టీడీపీ కార్యాలయంలో శుక్రవారం ఉదయం 9గంటలకు ఎమ్మెల్యే వేగేశన టీడీపీ, జనసేన, బీజేపీల నాయకులు, కార్యకర్తలకు అందుబాటులో ఉంటారని టీడీపీ మండల అధ్యక్షుడు ఎండీ అఫ్జల్ తెలిపారు.

సంపత్ గణపతి పరివార్ సభ్యుల చేయూత

బాపట్ల, సెప్టెంబరు 19 : ముంపు ప్రాంతాల్లోని వరద బాధితులకు సాయం చేసేందుకు తమ వంతుగా సంపత్‌గణపతి పరివార్ సభ్యులు 33,333 రూపాయల చెక్కును గురువారం ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మకు అందజేశారు. ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్‌కు పంపించాలని మహిళలు కోరారు. స్థానిక మత్స్యందరవల్లీ రాజ్యలక్ష్మీ సమేత క్షీరభావన్నారాయణస్వామి దేవాలయంలో ఏర్పాటు చేసిన వినాయకుడి మండపం వద్ద నరేంద్రవర్మకు చెక్కును అందజేశారు.

గ్రామాలు పరిశుభ్రంగా పచ్చదనంతో ఉండాలి

స్వచ్ఛతా హీ సేవపై అవగాహన ర్యాలీ



మానవహారంగా ఏర్పడిన విద్యార్థులు, ఉద్యోగులు, విద్యార్థులు

చుండూరు, సెప్టెంబరు 19: గ్రామాలు పరిశుభ్రంగా పచ్చదనంతో ఉంటే ప్రజలు ఆరోగ్యవంతమైన జీవనం సాగించవచ్చునని ఎంపీ డీవో టి.సుగుణమ్మ తెలిపారు. గురువారం యడ్లపల్లిలో గ్రామ పంచాయతీ ఐటీసీ సెర్ప్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాలను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆరోగ్య కార్యకర్తలు, పారిశుధ్య కార్మికులు, స్వచ్ఛతపై ర్యాలీ నిర్వహించారు. మానహారంగా ఏర్పడ్డారు. కార్యక్రమంలో ఎంపీడీవో టి.సుగుణమ్మ, సర్పంచ్ ఎస్‌కే ముంతాజ్, పి.నేతాజీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బాపట్ల, సెప్టెంబరు 19 : మండలంలోని ముత్తాయపాలెంలో గురువారం స్వచ్ఛత హీ సేవపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఐటీసీ బంగారు భవిష్యత్తు, సెర్ప్ సంస్థల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో భాగంగా ముత్తాయపాలెం హైస్కూల్ విద్యార్థులతో కలిసి మానవహారంగా ఏర్పడి వ్యక్తిగత పరిశుభ్రతతోపాటు పరిసరాల శుభ్రత పాటించాలని, మరుగుదొడ్డి వినియోగించాలని నినాదాలు చేసి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సెర్ప్ సంస్థ ఏపీసీ నారాయణ, ఎంపీడీవో పులి శరత్‌బాబు, సీవో అరుణ, బీసీ సెల్ అధ్యక్షుడు శ్రీనివాసరావు, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

● విద్యార్థులు పర్యావరణ హితం కాంక్షించాలని డాక్టర్ ఎన్టీఆర్ ఆహార విజ్ఞాన సాంకేతిక కళాశాల అసోసియేట్ డీన్ ఎంఎస్ బేగ్ కోరారు. స్వభావ స్వచ్ఛత సంస్కార స్వచ్ఛత కార్యక్రమంలో భాగంగా కళాశాల ఎన్ ఎస్ఎస్ వలంటీర్లతో కలిసి గురువారం ర్యాలీ నిర్వహించారు. అనంతరం కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలోని ఉద్యానవనంలో సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు.

పారిశుధ్య కార్మికులకు ప్రథమ చికిత్సపై అవగాహన

● మున్సిపల్ కమిషనర్ వి.నిర్మల్‌కుమార్

బాపట్ల, సెప్టెంబరు 19 : పారిశుధ్య కార్మికులు ప్రథమ చికిత్సపై అవగాహన కలిగియుండాలని మున్సిపల్ కమిషనర్ వి.నిర్మల్ కుమార్ తెలిపారు. స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా గురువారం కార్మికులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. వైద్యాధికారి డాక్టర్ బిళ్లా మౌనిక మాట్లాడుతూ కార్మికులు తప్పనిసరిగా ఆరోగ్య సూత్రాలు పాటించటంతోపాటు ఏదైనా ప్రమాదం జరిగితే ప్రథమ చికిత్స చేసుకొని తక్షణమే ఆస్పత్రికి రావాలని తెలిపారు. సమావేశంలో మున్సిపల్ ఏఈ ఉమామహేశ్వరరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సీహెచ్ కరుణ పాల్గొన్నారు.

ప్రజల్లో ధార్మిక చైతన్యం తీసుకురావాలి

● హిందూ ధర్మప్రచార పరిషత్

బాపట్ల, సెప్టెంబరు 19 : ప్రజల్లో భక్తి భావాన్ని పెంపొందించి ధార్మిక చైతన్యం తీసుకురావాలని టీటీడీప హిందూ ధర్మప్రచార పరిషత్ సభ్యులు పేర్కొన్నారు. టీటీడీ ధార్మిక కార్యక్రమంలో భాగంగా ఉమ్మడి గుంటూరుజిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ అమ్మడు ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని శీలంవారిపాలెం కోదండరామాలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ భజనలు, ఉపన్యాసాలు, లక్ష్మీ అమ్మవారి కుంకుమ పూజలు ఏర్పాటు చేసి ప్రజల్లో భక్తి భావాన్ని పెంపొందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అర్చకులు ఉంగుటూరు కిరణ్మయి, వెంకటప్రసాద్, ఓగిరాల శైలజ, రామ్మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు కిట్‌లు పంపిణీ

కర్లపాలెం, సెప్టెంబరు 19: మండలంలోని పెదగొల్లపాలెం పంచాయతీ యారం వారిపాలెంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు గురువారం విజయశ్రీ విజిట్ చేసి స్టూడెంట్ కిట్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టి.శ్రీనివాసరెడ్డి, ఏఎంవో మోజెస్, ఎంఈవో-1 ఎన్.వి జయశ్రీ, తదితరులు పాల్గొన్నారు.

యానాదులకు నిత్యావసరాల పంపిణీ

బాపట్ల, సెప్టెంబరు 19: మండలంలోని తూర్పు పిన్నిబోయనవారిపాలెంలో కాల్వకట్టలపై నివాసం ఉంటున్న యానాదుల కుటుంబాలకు రత్నచారిటబుల్‌ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. తమవంతుగా ఈ సాయం అందిస్తున్నట్లు ట్రస్టు అధ్యక్షుడు కొప్పూరి రత్నప్రసాద్ తెలిపారు. కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు కాగిత కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహార మాసోత్సవాలు

కర్లపాలెం, సెప్టెంబరు 19 : పాతనందాయపాలెంలో గురువారం అంగన్‌వాడీ సీడీపీవో ఆధ్వర్యంలో సూపర్‌వైజర్లు, కార్యకర్తలు పౌష్టికాహార వారోత్సవాలను నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ సౌజన్య, సర్పంచ్ చిట్టెమ్మ, ఎంఎల్‌హెచ్‌పీ తదితరులు పాల్గొన్నారు.

వేమూరు, సెప్టెంబరు 19 : మండలంలోని పెరవలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం పోషకాహార మాసోత్సవాల్లో భాగంగా ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఐసిడిఎస్ ఏరియా సూపర్‌వైజర్ శాంతిశ్రీ అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు.

వరద బాధితులకు దుప్పట్లు, టవల్స్ పంపిణీ



బాధితులకు దుప్పట్లు, టవల్స్ పంపిణీ చేస్తున్న దాత, వైద్యులు శ్రీవిద్య, టీడీపీ నేత మురళీకృష్ణ తదితరులు

కొల్లూరు, సెప్టెంబరు 19 : వరద బాధితులకు దాతలు దుప్పట్లు, టవల్స్ పంపిణీ చేశారు. గురువారం మండల పరిధిలోని తోకలవానిపాలెం, తురకపాలెం, కృష్ణనగర్ గ్రామాల్లోని 500 కుటుంబాలకు పెమ్మసాని ఫౌండేషన్, గుంటూరుకు చెందిన మహిళా వైద్యుల సహకారంతో వైద్యురాలు శ్రీవిద్య స్థానిక ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు పిలుపు మేరకు దుప్పట్లు, టవల్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కృష్ణ పశ్చిమ డెల్టా ప్రాజెక్టు కమిటీ మాజీ ఛైర్మన్ మైనేని మురళీకృష్ణ మాట్లాడుతూ వరద ప్రభావిత గ్రామాల్లో ప్రభుత్వ యంత్రాంగంతో పాటు ఎమ్మెల్యే ఆనందబాబు ఎటు వంటి ప్రాణనష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకున్నారని వారి కృషి అభినందనీయమన్నారు. వరద వల్ల పంటలను కోల్పోయిన రైతుల కు ప్రభుత్వం త్వరలోనే పరిహారం అందించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అమరావతి పరిరక్షణ సమితి ఛైర్మన్ తిరుపతిరావు, దివి చంటి, సర్పంచ్ కృష్ణమోహన్, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకుల పంపిణీ

వరద బాధితులకు నిత్యావసరాలను స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు పంపిణీ చేశారు. గురువారం మండలపరిధిలోని జువ్వలపాలెం శివారు గుంటూరుగూడెంలో హార్వెస్ట్ ఇండియా సంస్థ ఛైర్మన్ కత్తెర సురేష్ కుమారుడు డేవిడ్ యశ్వంత్ కుమార్ బాధితులకు కూరగాయలు, నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ డాక్టర్ కనగాల మధుసూదనప్రసాద్, సుద్దపల్లి నాగరాజు, శిగిలిశెట్టి రాఘవరావు తదితరులు పాల్గొన్నారు.

లంక గ్రామాలకు వరి గడ్డి సరఫరా



లంక గ్రామాలకు వరి గడ్డి పంపుతున్న టీడీపీ శ్రేణులు

అవమృతలూరు, సెప్టెంబరు 19 : వరద కారణంగా దెబ్బతిన్న లంక గ్రామాలకు వరిగడ్డిని తెలుగుదేశం పార్టీ శ్రేణులు గురువారం సరఫరా చేశారు. అమృతలూరు నుంచి రెండు ట్రాక్టర్లు, తురుమెళ్ళ నుంచి మూడు ట్రాక్టర్ల వరిగడ్డిని జువ్వలపాలెం, తిప్పలకట్ట, కిష్కిందపాలెం, చింతమోటు గ్రామాలకు పంపారు. కార్యక్రమంలో శరణుగిరి, నార్లశ్రీను, సర్పంచ్ రాము, జేమ్స్, బేతాళ కిరణ్, మార్పు విజేంద్రరావు, అళ్ళ అంకమ్మరావు, వల్లభనేని నాగేశ్వరరావు, మార్పు దానుబాబు పాల్గొన్నారు.

కొల్లూరు, సెప్టెంబరు 19 : వరద ప్రభావిత గ్రామాల్లో పశు పోషకులకు దాతలు అందించిన పశుగ్రాసాన్ని టీడీపీ నాయకుడు యార్లగడ్డ శ్రీనివాసరావు (బుజ్జి) పంపిణీ చేశారు. అమృతలూరు నుంచి టీడీపీ నాయకులు శరణుగిరి తదితరులు రెండు ట్రాక్టర్ల పశుగ్రాసాన్ని జువ్వలపాలెం గ్రామానికి పంపించారు.

ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్న వైసీపీ నేతపై ఫిర్యాదు

బాపట్ల, సెప్టెంబరు 19: వైసీపీ ఎస్సీసెల్ నాయకుడు జోగి రాజా కూటమి ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నాడని టీడీపీ యువనాయకులు గురువారం పట్టణ సీఐ అహ్మద్ జానీకి ఫిర్యాదు చేశారు. ఉద్దేశపూర్వకంగా విమర్శలు చేస్తున్న జోగిరాజాపై చర్యలు తీసుకోవాలన్నారు. బాపట్లలో రియల్ ఎస్టేట్ వ్యాపారాల నుంచి అక్రమ వసూళ్ళు చేస్తున్నారని, ఔట్ సోర్సింగ్ పద్ధతిని తన అనుచరులను ప్రభుత్వ కార్యాలయాల్లో పెట్టారని, ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మపై అసత్య ప్రచారాలకు పాల్పడుతున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ప్రభుత్వ సంస్థలపై తప్పుగా ప్రచారం చేస్తున్న ఆయనపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. వైసీపీ పాలనలో కూడా జోగి రాజా ఇదే తరహాలో టీడీపీ శ్రేణులను దుర్భాషలాడుతూ అనేక విధాలుగా విమర్శలు చేశారన్నారు. ప్రస్తుతం అదే ధోరణితో ఎమ్మెల్యేపై విషప్రచారం చేస్తున్నారని దీనిపై చర్యలు తీసుకోవాలని వారు కోరారు. కార్యక్రమంలో 32వవార్డు టీడీపీ అధ్యక్షుడు ఐనంపూడి షాలెంరాజు, బీసీ సెల్ సెక్రటరి అంకాల శ్రీనివాస్‌యాదవ్, మార్పు ఆనంద్, వంశీ తదితరులున్నారు.

ఎస్సీ, ఎస్టీ కేసుల్లో రిలీఫ్ నిధులు విడుదల చేయాలి

● దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు నాగేశ్వరరావు

బాపట్ల, సెప్టెంబరు 19 : ఎస్సీ, ఎస్టీ కేసుల్లో రిలీఫ్ నిధులు విడుదల చేయాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు నీలం నాగేశ్వరరావు కోరారు. ఈ విషయమై గురువారం మండలపరిషత్ కార్యాలయ ప్రాంగణంలోని అంబేద్కర్ దంపతుల విగ్రహం వద్ద కరపత్రాలు ప్రదర్శించారు. కార్యక్రమంలో మాలమహానాడు అధ్యక్షుడు దారా అంజయ్య, బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు కాగిత కోటేశ్వరరావు, రేగులగడ్డ చంద్రశేఖర్, గుదే రాజారావు తదితరులు పాల్గొన్నారు.

సామూహికంగా పౌర్ణమి హారతులు



ఆలయంలో పౌర్ణమి హారతులు ఇస్తున్న మహిళలు

భట్టిప్రోలు (కొల్లూరు), సెప్టెంబరు 19 : భాద్రపద శుద్ధ పౌర్ణమి పురస్కరించుకుని సమరసతా సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలు దేవాలయాల్లో సామూహిక హారతులు నిర్వహించినట్లు జిల్లా ధర్మ ప్రచారక్ జంజనం హేమశంకరరావు తెలిపారు. భాద్రపద పౌర్ణమికి ప్రత్యేక ప్రాధాన్యత ఉందని, సామూహిక హారతులు వల్ల దృష్టి దోషాలు తొలగి శుభాలు కలుగుతాయన్నారు. కార్యక్రమంలో ధర్మ ప్రచారకులు చింతల మురళీకృష్ణ, అక్కల సుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు ఇనుప అల్మరా వితరణ

భట్టిప్రోలు (కొల్లూరు), సెప్టెంబరు 19: తాను పని చేస్తున్న పాఠశాలకు ఇనుప అల్మరాను ఓ ఉపాధ్యాయుడు వితరణగా ఇచ్చాడు. గురువారం మండలపరిధిలోని వెల్లటూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో సైన్స్ ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న కె.శివరామకృష్ణ ఈ నెల 30వ తేదీన ఉద్యోగ విరమణ చేయనున్నారు. ఈ సందర్భంగా పాఠశాలలోని ప్రయోగశాలలో జీవశాస్త్ర నమూనాలను భద్రపరిచేందుకు రూ.10 వేలు విలువ కలిగిన ఇనుప అల్మరాను హెచ్‌ఎం అరుణ్‌కుమారికి అందజేశారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం మాట్లాడుతూ 35 సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తిలో ఉంటూ ఎంతో మంది విద్యార్థులను తీర్చిదిద్దడంతో పాటు విజ్ఞాన శాస్త్ర ప్రాజెక్టుల్లో జాతీయ స్థాయిలో గుర్తింపు పొందారని ఆయనను సేవలను కొనియాడి జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో ఏపీఎస్‌ఎస్‌టీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు గుర్రం మురళీమోహన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

డొంక అక్రమణ నిలిపివేయాలని తహసీల్దార్‌కు వినతి

బాపట్లరూరల్, సెప్టెంబరు 19: మురుకుండపాడు గ్రామపంచాయతీ పరిధిలోని సర్వే నెంబరు 199 సర్కార్‌వారి డొంక ఆక్రమణ నిలుపుదల చేయాలంటూ ఓ వ్యక్తి బాపట్ల తహసీల్దార్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. వివరాల్లోకి వెళితే బాపట్ల మండలం నరసాయపాలెం గ్రామానికి చెందిన ప్రవీణ్‌కుమార్ అనే వ్యక్తికి మురుకుండపాడు గ్రామపంచాయతీ సర్వే నెంబరు 199 సర్కార్‌వారి డొంకకు ఇరువైపుల నరసాయపాలెం గ్రామపంచాయతీలోని సర్వేనెంబరు 522/1లో 2 ఎకరాల 55సెంట్లు ఉన్నది. మురుకుండపాడు గ్రామపంచాయతీ పరిధిలోని సర్వేనెంబరు 200/3 ఎకరం 48సెంట్లు పట్టా మాగాణి భూమి కలదు. ఈభూమి పక్కనే ఉన్న డొంక రైతుల రాకపోకలకు ఎంతో ఉపయోగకరంగా ఉంది. ఆ డొంకను కొందరు ఉద్దేశపూర్వకంగా సర్వే హద్దురాళ్ళను పీకేసి ఆక్రమణకు గురిచేస్తున్నారు. ఆక్రమణకు పాల్పడుతున్న వ్యక్తులపై రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రవీణ్‌కుమార్ బాపట్ల తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశారు.


మద్దిరాలపాడులో ఏర్పాట్లు పరిశీలిస్తున్న కలెక్టర్, ఎస్పీ, ఇతర అధికారులు

నేడు జిల్లాకు సీఎం చంద్రబాబు రాక

- మద్దిరాలపాడులో 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమం
- మధ్యాహ్నం 2.30 గంటలకు రాక
- రాత్రికి రాత్రే ఏర్పాట్లు చేసిన యంత్రాంగం
- మంత్రి స్వామి, ఎమ్మెల్యే బీఎన్ పర్యవేక్షణ

(ఆంధ్రజ్యోతి, ఒంగోలు)

సీఎం చంద్రబాబునాయుడు శుక్రవారం మధ్యాహ్నం జిల్లాకు రానున్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు పూర్తయిన సందర్భంగా ప్రభుత్వం నిర్ణయించిన 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమంలో పాల్గొనేందుకు ఆయన వస్తున్నారు. సంతనూతలపాడు నియోజకవర్గం నాగులుప్పలపాడు మండలం మద్దిరాలపాడు గ్రామంలో జరగనున్న కార్యక్రమంలో ఆయన పాల్గొంటారు. మధ్యాహ్నం 2.30 గంటల సమయంలో ఆయన హెలికాప్టర్‌లో అక్కడకు వస్తారు. చదలవాడలోని శ్రీవిష్ణు విల్లాస్‌లో ఉన్న హెలిప్యాడ్‌లో దిగుతారు. సమీపంలో ఉన్న మద్దిరాలపాడు గ్రామంలోని కొన్ని నివాసాలకు వెళ్లి ప్రజలను కలుస్తారు. తర్వాత గ్రామంలోని ఆంజనేయస్వామి విగ్రహం వద్ద జరిగే గ్రామసభలో పాల్గొని ప్రసంగిస్తారు. అనంతరం బయలుదేరి విజయవాడ వెళతారు. గురువారం రాత్రి 7.30 తర్వాత సీఎం కార్యక్రమ సమాచారం అందడంతో కలెక్టర్ తమీమ్ అన్సారియా, ఎస్పీ దామోదర్‌లు అధికార యంత్రాంగంతో అక్కడకు వెళ్లి కార్యక్రమానికి కావాల్సిన ఏర్పాట్లను చేస్తున్నారు. మంత్రి బాలవీరాంజనేయస్వామి, ఎమ్మెల్యే బీఎన్ విజయ్‌కుమార్‌లు అధికారులతో మాట్లాడి ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ పర్యాయం సీఎం అయ్యాక తొలిసారి గ్రామానికి వస్తున్న చంద్రబాబు కార్యక్రమం విజయవంతం కోసం మండల, గ్రామ టీడీపీ నాయకులు గ్రామంలో ప్రచారం చేపట్టారు.


విరాళం చెక్కును అందజేస్తున్న ఇంకొల్లు మండల నాయకులు

వరద బాధితులకు రూ.7.45లక్షల విరాళం

- ఎమ్మెల్యే ఏలూరికి అందజేసిన టీడీపీ నాయకులు

ఇంకొల్లు, సెప్టెంబరు 19 :విజయవాడ వరద బాధితులకు సహాయం చేయాలన్న ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పిలుపు మేరకు టీడీపీ మండల పార్టీ నాయకులు విరాళాన్ని అందజేశారు. గ్రామస్థుల నుంచి సేకరించిన రూ.7,45,743 విరాళాన్ని గురువారం ఎమ్మెల్యే ఏలూరికి విజయవాడలో కలిసి అందజేశారు. కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు నాయుడు హనుమంతరావు, నాయకులు కరి శ్రీనివాసరావు, జడ్పీటీసీ మాజీ సభ్యుడు గుంజి వెంకట్రావు, టౌన్ అధ్యక్షుడు వలేరు మార్క్, పేర్ని బాపయ్య, గోరంట్ల కోటయ్య,చిలుకూరి శ్రీనివాసరావు, అనంతలక్ష్మి, వీరాంజనేయులు, నాగేంద్రం, శ్రీనివాసరావు పాల్గొన్నారు.


సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కొండయ్య

సేవాదృక్పథం అభినందనీయం

- ఎమ్మెల్యే కొండయ్య

చీరాల, సెప్టెంబరు 19 :విద్యార్థుల సేవాదృక్పథం అభినందనీయమని ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య అన్నారు.స్వర్ణ రోడ్డులోని శ్రీసత్యసాయి ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో గురువారం జరిగిన కార్యక్రమానికి ఎమ్మెల్యే కొండయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్కూల్‌లో 6 నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు సేకరించిన రూ.50వేలను చెక్కు రూపంలో వరద బాధితుల సహాయార్థం సీఎం రిలీఫ్ ఫండ్‌కు ఇవ్వాలని ఎమ్మెల్యే కొండయ్యకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఐకమత్యంగా ముందడుగు వేస్తే ఎన్ని సమస్యలనైనా సునాయాసంగా జయించవచ్చన్నారు. సీఎం చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రాభివృద్ధిలో అందరం భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు చక్కగా చదువుకుని ఉన్నతంగా ఎదగాలని సూచించారు. కార్యక్రమంలో స్కూల్ యాజమాన్య ప్రతినిధులు, అధ్యాపకులు, పలువురు టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

మర్రిపూడి, సెప్టెంబరు 19 : మండలంలోని వల్లాయపాలెం రహదారిలో మోటార్‌సైకిల్ అదుపుతప్పి ఓ యువకుడు మృతి చెందాడు. పోలీసుల కథనం మేరకు... కొనకనమిట్ల మండలంలో చింతగుంట గ్రామానికి చెందిన ఆదిమూలం సుధీర్ ఐదు రోజుల క్రితం భార్యతో కలిసి అత్త ఊరైన వల్లాయపాలెం వచ్చాడు. బుధవారం పొదిలిలో స్నేహితుని వివాహానికి మోటార్‌సైకిల్‌పై వెళ్లాడు. రాత్రి 8 గంటల తరువాత కూడా తిరిగి రాకపోవడంతో మర్రిపూడి పరిసర ప్రాంతాల్లో వెతికారు. అయినప్పటికీ ఆచూకి లభించలేదు. గురువారం ఉదయం బహిర్భూమికి వెళ్ళిన కొందరికి స్థానిక ఎస్సీకాలనీ సమీపంలో వల్లాపాలెం రోడ్డుకు ఉత్తరం వైపున మోటార్‌సైకిల్‌తోపాటు యువకుని మృతదేహం కనిపించింది. వెంటనే సమాచారాన్ని ఎస్‌ఐ రమేష్‌బాబు కు చేరవేశారు. మృతుని భార్య చిట్టి మృతదేహం తన భర్తదేనని గుర్తించి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అతివేగం కారణంగా మోటార్‌సైకిల్ అదుపుతప్పి ప్రమాదానికి గురై మృతి చెంది ఉంటాడని భావిస్తున్నారు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

ట్రావెల్స్ బస్సు ఢీకొని బైకిస్టు మృతి

సింగరాయకొండ/టంగుటూరు, సెప్టెంబరు 19 : మోటార్ సైకిల్‌పై రోడ్డు దాటుతున్న వ్యక్తిని శ్రీకృష్ణ ట్రావెల్ బస్సు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైకిస్ట్‌కి తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటన స్థానిక జాతీయ రహదారిపై కలికివాయి ఫ్లైఓవర్ సమీపంలోకి ఎమర్జెన్సీ ల్యాండింగ్‌పై గురువారం ఉదయం చోటుచేసుకుంది. పోలీసుల తెలిపిన వివరాలు మేరకు.. టంగుటూరు అరుంధతీవాడకు చెందిన సంతోష్ కలికివాయి ఫ్లైఓవర్ సమీపంలో ఎమర్జెన్సీ ల్యాండింగ్ పక్కన టిఫిన్ దుకాణాన్ని నడుపుకుంటున్నారు. తాగునీరు తెచ్చుకోవడానికి బైక్‌పై రోడ్డు దాటుతుండగా కావలి వైపు నుంచి ఒంగోలు వైపు వెళ్తున్న శ్రీకృష్ణ ట్రావెల్స్ బస్సు అదుపుతప్పి మోటార్ బైక్‌ను బలంగా ఢీకొట్టింది. దీంతో సంతోష్‌కి తీవ్రగాయాలయ్యాయి. సమాచారం అందుకున్న హైవే మొబైల్ పోలీసులు, పోలీస్ సిబ్బంది హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకొని క్షతగాత్రుడిని హైవే అంబులెన్స్‌లో ఒంగోలులోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. సంతోష్ పరిస్థితి విషమంగా మారడంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందాడు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఆపేదెవరు?

- పేకాట.. వ్యభిచారం.. కేరాఫ్‌గా లాడ్జీలు
- మార్కాపురం, పొదిలిలో జోరుగా నిర్వహణ
- మామూళ్ల మత్తులో చోద్యం చూస్తున్న పోలీసులు
- వైసీపీ హయాం నుంచి నిర్విరామంగా కొనసాగింపు
- కొత్త అధికారులు వచ్చినా ఇంకా ఆ వైపు దృష్టిపెట్టని వైనం



ప్రభుత్వం మారినా అసాంఘిక కార్యక్రమాలకు నియోజకవర్గంలో అడ్డుకట్ట పడటం లేదు. గత వైసీపీ ప్రభుత్వ హయాం నుంచి నడుస్తున్న తంతు నేటికీ కొనసాగుతూనే ఉంది. కాసులు కురిపించే వ్యవహారాలు కావడంతో అధికారయంత్రాంగం కట్టడిపై దృష్టిసారించేందుకు వెనుకంజ వేస్తోంది. ఏవో చిన్నపాటి కేసులను నమోదు చేస్తూ తాము పనిచేస్తున్నామని ఉన్నతాధికారుల వద్ద ఉనికి చాటుకుంటున్నారు. పెద్దస్థాయిలో జరుగుతున్న వ్యవహారాల జోలికి మాత్రం వెళ్లకుండా నిద్ర నటిస్తున్నారు. దీంతో మార్కాపురం డివిజన్‌లోని ప్రధాన పట్టణాల్లో పేకాట, వ్యభిచారాలు విచ్చలవిడిగా కొనసాగుతున్నాయి. ముఖ్యంగా అందుకు లాడ్జీలు వేదికలుగా మారుతున్నాయి. అందులో కూడా సింహభాగం వైసీపీ నాయకులకు చెందిన వాటిల్లోనే ఈ తంతు నిర్విరామంగా కొనసాగుతోంది.

మార్కాపురం, సెప్టెంబరు 19 : మార్కాపురం డివిజన్‌లోని మార్కాపురం, పొదిలి తదితర పట్టణాల్లో చిన్నా పెద్దవి కలిపి సుమారు 100 వరకు లాడ్జీలు, హోటళ్లు ఉన్నాయి. 90 శాతానికిపైగా వాటిల్లో అసాంఘిక కార్యకలాపాలు జోరుగా సాగుతున్నాయి. ముఖ్యంగా మార్కాపురం పట్టణంలోని పలువురు ప్రముఖులకు చెందిన లాడ్జీల్లోనే బహిరంగంగా ఈ తంతు సాగుతున్నట్లు తెలుస్తోంది. గతంలో పనిచేసిన అధికారులు కొందరు కొంత మేర కట్టడి చేశారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో పేకాట జూదం, వ్యభిచారాలు మూడు పువ్వులు ఆరు కాయలుగా ఈ వ్యవహారాలు నడుస్తూనే ఉన్నాయి. అధికారులు మారుతున్నా కిందిస్థాయి సిబ్బందికి ఈ వ్యవహారాలు తెలిసి జరుగుతున్నావే.

మామూళ్ల మాటున నిబంధనలకు నీళ్లు

లాడ్జీల్లో ఎలాంటి అసాంఘిక కార్యకలాలు జరగకుండా పోలీసులు పలు నిబంధనలు పెట్టారు. ప్రధానంగా ఎవరైనా హోటళ్లల్లో రూము అద్దెకు తీసుకుంటే తప్పకుండా ఆధార్ కార్డు ఇవ్వాలి. అంతేకాక ఆడ, మగ అయితే తప్పకుండా వాళ్లు భార్యాభర్తలా అనేది పరిశీలించి మాత్రమే ఇవ్వాలి. మరీ ముఖ్యంగా ముగ్గురిని మించి రూములోకి అనుమతించకూడదు. ఎన్ని గంటలకు వాళ్లు రూము తీసుకున్నారు, ఎప్పుడు ఖాళీ చేశారు తదతర వివరాలు తప్పక రిజిస్టర్‌లో పొందుపర్చాలి. లాడ్జీలను పోలీసులు క్రమంతప్పకుండా పరిశీలించి నిబంధనల మేరకు నడుస్తున్నాయో లేదో చూడాలి. సీసీ కెమారాలు ఉండాలి. అయితే అవేవీ సక్రమంగా ఉండటం లేదు. నిబంధనలను పట్టించుకోకుండా ఉండేందుకు ప్రతి లాడ్జీ యాజమాన్యం నెలవారీగా పోలీసు అధికారులకు మామూళ్లు ఇస్తున్నట్లు సమాచారం. అంతేకాక ఉన్నతాధికారులు ఎవరైనా వచ్చినప్పుడు, ప్రధాన నాయకుల పర్యటనలు ఉన్నప్పుడు ఉచితంగా రూములు ఇస్తుండటంతో వారిని చూసీచూడనట్లు వదిలేస్తున్నారు.

అనైతిక కార్యకలాపాలకు పెద్దమొత్తంలో వసూలు

లాడ్జీల్లో రూములు తీసుకుంటే వచ్చే అద్దె తక్కువే. అదే అసాంఘిక కార్యకలాపాలకు ఇస్తే తక్కువ సమయంలో ఎక్కువ అద్దె వస్తుంది. ఈ నేపథ్యంలోనే మార్కాపురం, పొదిలి పట్టణాల్లోని లాడ్జీల్లో ఈ అక్రమ తంతు జోరుగా సాగుతోంది. ప్రధానంగా మద్యపానం కోసం ఎక్కువగా రూములు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. లాభసాటి వ్యాపారం కావడంతో కొందరు భవనాలు అద్దెకు తీసుకుని లాడ్జీలుగా మార్చుకుని నడుపుతున్న పరిస్థితి. కొందరు రెండు, మూడు లాడ్జీలు కూడా నిర్వహిస్తుండటం విశేషం.

కాలేజీ రోడ్డులో వైసీపీ నాయకుని కనుసన్నల్లో..

మార్కాపురంలోని కాలేజీ రోడ్డులో ఓ వైసీపీ నాయకునికి రెండు లాడ్జీలు ఉన్నాయి. ఒక దాంట్లో వ్యభిచారం, మరొక దాంట్లో పేకాట జూదం నడుస్తోంది. 2019కి ముందు టీడీపీ ప్రభుత్వ హయాంలో పలు మార్లు పోలీసులు దాడులు చేసి కేసులు నమోదు చేసిన ఘటనలు కూడా ఉన్నాయి. చివరికి ఒక లాడ్జీలో సంఘంలోని కొందరు పెద్ద మనుషులతో లాడ్జీ యజమాని వ్యభిచారం చేయిస్తున్నట్లు అధికారులకు ఫిర్యాదులు అందాయి. ప్రధానంగా ఓ ఎముకల వైద్యుడు సంపాదనే ధ్యేయంగా అసాంఘిక వ్యవహారాలను స్వయంగా చేయిస్తున్నట్లు తేలింది. తన పార్టీ వాళ్లు కాకపోయినా అప్పట్లో ఓ మాజీ ప్రజాప్రతినిధి వారిని కాపాడారు. 2019లో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో వైసీపీ నాయకుడు పూర్తిస్థాయిలో రెండు లాడ్జీల్లో అసాంఘిక కార్యకలాపాలను ప్రోత్సహించాడు. అధికార పార్టీ నాయకుడు కావడం అవసరమైనప్పుడు గదులు ఇస్తుండటం, నెల మామూళ్లు ఠంచనుగా పంపడం తదితర కారణాలతో పోలీసులు ఆ వైపు కన్నెత్తిచూసిన పాపానపోలేదు.

కోర్టు కూడలి సమీపంలో భారీగా పేకాట శిబిరం

స్థానిక కోర్టు కూడలి సమీపంలో జిల్లాలోనే అత్యంత పెద్దదైన పేకాట శిబిరం నిర్వహిస్తున్నట్లు సమాచారం. గతంలో లాడ్జీగా ఉన్న ఆ భవంతిలో ప్రస్తుతం వైద్యశాల నడుస్తోంది. దాని పైఅంతస్థులో కట్టుదిట్టమైన భద్రత మధ్య ఉన్న ఓ పెద్ద హాలులో దశాబ్దకాలంగా జూదం డెన్ నడుస్తోన్నట్లు తెలుస్తోంది. అక్కడ మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు మాత్రమే నడిచే ఈ శిబిరంలో రూ.లక్షల్లో చేతులు మారుతాయి. ఆ శిబిరానికి సంఘంలో పెద్ద మనుషులుగా చలామణీ అవుతున్న పలువురు తరచూ హాజరవుతుంటారు. పోలీసులతో పాటు ఎవరు అధికారంలో ఉన్నా ఆ పార్టీ నాయకులకు పెద్దమొత్తంలో మామూళ్లు ముట్టజెప్పడం ఆ భవంతి యజమాని ఆనవాయితి. అంతేకాక రాష్ట్ర, జిల్లాస్థాయి నాయకులతో కూడా సత్సంబంధాలు ఉండటంతో ఎవరూ ఆ వైపు కన్నెత్తి చూడటం లేదు. గతంలో కొందరు ఈ వ్యవహారంపై జిల్లా పోలీసు అధికారికి ఫిర్యాదు చేసినా స్థానిక అధికారులు తాము అక్కడ పరిశీలిస్తే అలాంటివి ఏమి జరగనట్లు నివేదికలు ఇచ్చిన సంఘటనలు ఉన్నాయి.

బస్టాండ్ ఎదురు లాడ్జీల్లో యథేచ్ఛగా..

పొదిలి పట్టణంలో బస్టాండ్ ఎదురుగా ఉండే లాడ్జీల్లో ఈ అక్రమ తంతు యథేచ్ఛగా కొనసాగుతోంది. వ్యభిచారం, పేకాట, మద్యపానం ఇక్కడ సర్వసాధారణమే. జిల్లాలో మధ్య ప్రాంతంలో ఉండటం, 24 గంటలు రవాణా సౌకర్యాలు అందుబాటులో ఉండటంతో పొదిలిలోని లాడ్జీలకు డిమాండ్ ఎక్కువగా ఉంది. ఎవరైనా ప్రయాణికులు కుటుంబంతో ఆయా లాడ్జీల్లోకి వెళ్లాలంటే జంకాల్సిన పరిస్థితులు ఉన్నాయి. మరీ ముఖ్యంగా మందుబాబుల ఆగడాలు ఆయా లాడ్జీల్లో అన్నీ ఇన్నీ కావు. ఇంత జరుగుతున్నా పోలీసులు మాత్రం చూసీచూడనట్లు వ్యవహరించడం విమర్శలకు తావిస్తోంది.

జనసేనలోకి బాలినేని

- కొత్త నేత కోసం వైసీపీ వేట
- ఆపార్టీ ఎంపీపీలు, జడ్పీటీసీలు టార్గెట్‌గా మాజీమంత్రి అడుగులు

(ఆంధ్రజ్యోతి, ఒంగోలు)

జిల్లాకు చెందిన మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి జనసేనలో చేరేందుకు జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. దీంతో త్వరలో ఒంగోలులో జరగబోయే ఒక కార్యక్రమంలో బాలినేని జిల్లాలోని తనతో నడిచే వైసీపీలోని అనుచరులతో జనసేన తీర్థం పుచ్చుకోనున్నారు. బుధవారం వైసీపీకి రాజీనామా చేసిన బాలినేని గురువారం సాయంత్రం మంగళగిరిలో పవన్‌కళ్యాణ్‌తో భేటీ అయ్యారు. సుమారు గంటసేపు వారి మధ్య చర్చలు జరిగాయి.

ఒంగోలులోనే చేరిక కార్యక్రమం

కాగా బాలినేని సూచనతో ఒంగోలులో జరిగే కార్యక్రమంలోనే ఆయనను పార్టీలో చేర్చుకునేందుకు పవన్‌కళ్యాణ్ అనుమతిచ్చారు. గతంలోనే మీ విషయాన్ని పరిశీలించాం అయితే జగన్‌తో మీకు ఉన్న బంధుత్వం దృష్ట్యా మిమ్మల్ని ఆహ్వానించలేదని పవన్‌కళాణ్ అన్నట్లు సమాచారం. ప్రస్తుతం మీరే వచ్చినందున మా పార్టీ తరఫున స్వాగతం పలుకుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారి మధ్య రాజకీయ చర్చలు కూడా జరిగినట్లు సమాచారం. అయితే పార్టీలో పదవులు కాని ఇతరత్రా విషయంలో గాని వారి మధ్య చర్చలు జరగలేదని తెలుస్తోంది. తనతో కొంతమంది పార్టీలోకి వస్తారని బాలినేని చెప్పగా వారిని కూడా చేర్చుకునేందుకు పవన్‌కళ్యాణ్ అంగీకరించినట్లు తెలిసింది. దీంతో బాలినేని ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ఆయా నియోజకవర్గాల్లో తనను అనుసరించే నాయకులతో గురువారం రాత్రే మంతనాలు ప్రారంభించారు. ప్రధానంగా వైసీపీకి చెందిన ఎంపీపీలు, జడ్పీటీసీల్లో తనకు అనుకూలంగా ఉన్న ఎక్కువమందిని జనసేనలోకి తీసుకెళ్లే ఆలోచనలో ఆయన పావులు కదుపుతున్నట్లు తెలిసింది.

ద్వితీయశ్రేణిపైనే దృష్టి

ఒంగోలులో ఇప్పటికే టీడీపీలో చేరిన వదిలేసి మిగిలిన వైసీపీ కార్పొరేటర్లతో కూడా చర్చలు జరిపారు. ఆయా నియోజకవర్గాల్లో ఉన్న ముఖ్య నాయకులను పక్కనపెట్టి వైసీపీలోని కిందిస్థాయి నాయకులు, ప్రజాప్రతినిధుల పైనే ఆయన ప్రధానంగా దృష్టిపెట్టినట్లు సమాచారం. కొండపి నియోజకవర్గానికి చెందిన వైసీపీ మాజీ ఇన్‌చార్జి ఒకరు కూడా ఆయనతో జనసేనలోకి వెళ్లేలా పరిస్థితి కనిపిస్తోంది. ఇక ఇద్దరు ఎమ్మెల్యేల్లో బూచేపల్లితో ఆయనకు అంతర్గతంగా కొన్ని మనస్పర్థలు ఉన్నాయి. వైపాలెం ఎమ్మెల్యే చంద్రశేఖర్‌కు బాలినేనితో అవినాభావ సంబంధాలు ఉన్నాయి. కానీ ఎమ్మెల్యేలను అటు టీడీపీ ఇటు జనసేన కానీ తీసుకునే ఉద్దేశంలో లేనట్లు తెలుస్తోంది. దీంతో బాలినేని కూడా ముందుగా ద్వితీయశ్రేణి నాయకులను జనసేనలోకి తీసుకెళ్లే ప్రయత్నాల్లో ఉన్నట్లు సమాచారం. మంచిరోజు చూసుకొని పార్టీలో చేరుతానని పవన్‌కళ్యాణ్‌కు సూచించిన బాలినేని మూడు తేదీలను ఎంపిక చేసుకున్నట్లు సమాచారం. వచ్చేనెల 4వతేదీ లేక మరో రోజు ఒంగోలులో జరిగే సభలో పవన్ సమక్షంలో ఆయన పార్టీలో చేరేందుకు ఏర్పాట్లు ప్రారంభించారు.

సురేష్, బూచేపల్లిలపై వైసీపీ దృష్టి

కాగా జిల్లాలో పార్టీ బాధ్యతలు అప్పగించే విషయంలో మాజీ మంత్రి సురేష్, దర్శి ఎమ్మెల్యే శివప్రసాద్‌రెడ్డిలవైపు జగన్ దృష్టిసారించినట్లు తెలిసింది. తొలి ప్రాధాన్యత బూచేపల్లికి ఇచ్చినట్లుగా సమాచారం. అయితే జిల్లాకు చెందిన ఒక ముఖ్య నాయకుడు సురేష్‌కు జిల్లా వైసీపీ అధ్యక్ష బాధ్యత ఇస్తే బాగుంటుదని ఆయనకు సూచించినట్లు తెలిసింది. అయితే జగన్ సురేష్‌కు రాష్ట్ర కమిటీలో బాధ్యతలు ఇచ్చి బూచేపల్లిని జిల్లా పార్టీ అధ్యక్షుడిగా నియమిస్తే బాగుంటదని అన్నట్లు సమాచారం. ప్రస్తుతం ఆ పార్టీలో సీనియర్ నాయకుల్లో ఎక్కువమంది పార్టీ అధ్యక్ష పదవి తీసుకునేందుకు సిద్ధం కాకపోవటం విశేషం. దీంతో జగన్ జోక్యం చేసుకొని బూచేపల్లి, సురేష్‌లో ఒకరిని ఒప్పిస్తారా లేక వైవీకి పూర్తి బాధ్యత అప్పగిస్తారా.. అన్నది చూడాల్సి ఉంది.


పవన్‌కల్యాణ్‌తో చర్చిస్తున్న బాలినేని

నాతో చాలామంది వస్తారు: బాలినేని

కాగా తనతోపాటు జనసేనలో చేరేందుకు జిల్లాలోని పలువురు వైసీపీ నాయకులు సిద్ధంగా ఉన్నారని బాలినేని తెలిపారు. వారందరినీ కలుపుకొని పార్టీలో చేరుతానని వెల్లడించారు. పవన్‌కళ్యాణ్‌తో కలిసిన తర్వాత మీడియాతో మట్లాడుతూ పవన్‌కళ్యాణ్ చూపిన ఆదరణ పట్ల సంతోషంగా ఉందన్నారు. విశ్వసనీయత అంటూ మాటలతో జగన్ నాయకులను మోసం చేశారని ఆరోపించారు. ఆయన పార్టీ పెట్టగానే తనతోపాటు 17 మంది పదవులు వదులుకొని పార్టీలో చేరితే మంత్రివర్గ విస్తరణలో వారందరినీ పక్కన పెట్టారని చెప్పారు.

ముసిలో ఇసుకాసురులు

- రాత్రి సమయంలో అక్రమ రవాణా
- పెద్ద పెద్ద గుంతలు పెట్టి మరీ తవ్వకాలు
- మొద్దునిద్రలో సంబంధిత అధికారులు


ఇసుక బావులను తలపిస్తోన్న పెద్ద గుంతలు

సంతనూతలపాడు, సెప్టెంబరు 19 : ఇసుకాసురులు రెచ్చిపోతున్నారు. ముసిని గుల్ల చేస్తున్నారు. మండలంలోని మద్దులూరు ఊరి చివరనున్న వాగులో బావులను తలపించేలా తవ్విన పెద్దపెద్ద గుంతలే అందుకు నిదర్శనం. ఇసుక కోసం భారీగా గోతులు తీయడంతో చుట్టుపక్కల పొలాల్లోని బోర్లల్లో జలాలు అడుగంటుతున్నాయి. దీంతో సాగునీటి సమస్య తీవ్రతరం అవుతోంది. అక్రమార్కులను నిలదీస్తే.. ఎవరికెళ్లాల్సినవి వారికెళ్తున్నాయని, మీరేం చేస్తారని ఎదురుదాడులకు దిగుతున్నట్లు సమాచారం. సంబంధిత అధికారులు సైతం మిన్నకుండిపోతున్నారు.

భూగర్భజలాలు పడిపోతున్నాయి

మద్దులూరు ఊరి చివరనున్న ముసిలో స్థాయికి మించి గోతులు తీయడంతో ప్రతి ఏటా భూగర్భజలాలు పడిపోతున్నాయంటూ రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇసుక అక్రమ రవాణాను నివారిస్తే వేసవిలో పంటలకు సాగునీరు పుష్కలంగా అందే అవకాశముంది. అయితే రాత్రిళ్లు ఇసుకను ట్రాక్టర్లతో తరలిస్తుంటే సంబంధిత శాఖా అధికారులకు తెలిసిన కూడా ఏమి అనకపోవడం గమనార్హం.

డీఈవో అవినీతిపై విచారణ

- వారంరోజుల్లో నివేదిక ఇస్తాం: ఆర్జేడీ

ఒంగోలు(విద్య), సెప్టెంబర్ 19 : వరద బాధితుల విరాళాల్లో జిల్లా విద్యాశాఖాధికారి డి.సుభద్ర అవినీతి పాల్పడ్డారన్న ఆరోపణలపై గురువారం పాఠశాల విద్యా గుంటూరు ఆర్జేడీ బి.లింగేశ్వరరెడ్డి విచారణ నిర్వహించారు. డీఈఓ అవినీతిపై తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం ఫిర్యాదు మేరకు పాఠశాల విద్యా కమిషనరు విజయరామారాజు గుంటూరు ఆర్జేడీని విచారణకు ఆదేశించారు. దీంతో ఆర్జేడీ స్థానిక సమగ్ర శిక్ష జిల్లా ప్రాజెక్టు కార్యాలయంలో విచారణ నిర్వహించారు. మొదటగా వరద బాధితుల విరాళాలు గోల్‌మాల్‌పై విచారణ నిర్వహించారు. జిల్లాలో వరద బాధితుల కోసం ఎంత మొత్తం సేకరించారు, ఆ నిధులను దేనికి వినియోగించారు, ఇంకా ఎంత మొత్తం ఉందని డీఈఓను ప్రశ్నించారు. కలెక్టరు ఆదేశాలు మేరకు వరద బాధితులను ఆదుకునేందుకు జిల్లాలో మొత్తం రూ.10,99,090 వసూలు చేశామని తమ వద్ద ప్రస్తుతం రూ.1.75లక్షలు చెక్కు ఉందని డీఈఓ చెప్పారు. మండలం వారీగా ఎవరి నుంచి ఎంత వసూలు చేశారు, ఆహార పొట్లాలు, వాటర్ బాటిళ్లకు ఎంత ఖర్చు చేశారు, మొత్తం జమా ఖర్చుల వివరాలను తనకు సమర్పించాలని ఆర్జేడీ ఆదేశించారు. రూ.1.75 లక్షల చెక్కును కలెక్టర్‌కు అందజేయమని ఆదేశించారు. డీఈఓ కార్యాలయం, సమగ్రశిక్ష కార్యాలయాల్లో ఎంతమంది టీచర్లను డిప్యుటేషన్ వేశారని, ఆ ఫైళ్లు తన ముందుంచాలని ఆదేశించారు. అదేవిధంగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు ఇవ్వడంలో జరిగిన అవినీతిపై కూడా విచారించారు. ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ఫైళ్లు, ఉపాధ్యాయులకు రావాల్సిన ప్రయోజనాలను తన ముందుంచాలన్నారు. ఆ ఫైళ్లను పరిశీలించారు. సెయింట్‌థెరిస్సా ఎయిడెడ్ హైస్కూలు ప్రభుత్వంలో విలీనమైనందున ఉపాధ్యాయులను, సిబ్బందిని ఒకటి రెండు రోజుల్లో కౌన్సెలింగ్ నిర్వహించి వారికి నియామకపు ఉత్తర్వులు ఇవ్వాలని డీఈఓను ఆదేశించారు.


విచారణ చేస్తున్న ఆర్జేడీ లింగేశ్వరరెడ్డి

వారం రోజుల్లో నివేదిక

విచారణ నివేదికను వారంరోజుల్లో పాఠశాల విద్యా కమిషనర్‌కు అందజేయనున్నట్లు ఆర్జేడీ లింగేశ్వరరెడ్డి తెలిపారు. ఫిర్యాదులోని ప్రతి అంశంపై విచారణ నిర్వహించామని, సమగ్ర నివేదికను రాస్తామన్నారు. ఫిర్యాదులోని అంశాలుపై అన్ని ఫైళ్లను పరిశీలించినట్లు చెప్పారు. ఐటీ సెల్ నియామకాలు గురించి మాట్లాడుతూ పరిశీలించి నియమిస్తామని తెలిపారు. ఐటీ సెల్‌ను బలోపేతం చేసేందుకు తాజాగా ప్రతిపాదనలు కోరామని ఆయన చెప్పారు. విచారణకు డీఈఓ సుభద్ర, ఒంగోలు ఎంఈఓ టి.కిషోర్‌బాబు, డీసీఈబీ కార్యదర్శి ఎం.శ్రీనివాసరావు, ఫిర్యాదు చేసిన టీఎన్‌యూఎస్ రాష్ట్ర అధ్యక్షులు మన్నం శ్రీనివాస్, ఉపాధ్యక్షులు పూర్ణచంద్రరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి యనమల ఆంజనేయులు పాల్గొన్నారు.

మరో మూడు అన్న క్యాంటీన్లు ప్రారంభం

- జిల్లాలో ఎనిమిదికి చేరిన సంఖ్య

(ఆంధ్రజ్యోతి, ఒంగోలు)

జిల్లాలో మరో మూడు అన్నా క్యాంటీన్లు ప్రారంభమయ్యాయి. దీంతో జిల్లాలో అన్న క్యాంటీన్ల సంఖ్య ఎనిమిదికి చేరింది. తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అన్న క్యాంటీన్ల ప్రారంభానికి శ్రీకారం పలికిన విషయం తెలిసిందే. ఒంగోలులో నాలుగు, చీమకుర్తిలో ఒకటి ఇప్పటికే నడుస్తున్నాయి. గురువారం సాయంత్రం కనిగిరిలో ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి, గిద్దలూరులో ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి, మార్కాపురంలో ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి చేతులమీదుగా క్యాంటీన్లు ప్రారంభించారు. పేదలకు రూ.5కే భోజనం, టిఫిన్ క్యాంటీన్‌లో అందిస్తారు.


కనిగిరి, మార్కాపురంలలో అన్నక్యాంటీన్లను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యేలు ఉగ్ర, కందుల



వెంకటాపురం సమీపంలో పమిడిపాడు మేజర్‌కు గండి పెట్టడంతో ప్రవహిస్తున్న నీరు

పమిడిపాడు మేజర్‌కు గండి కొట్టిన రైతులు

దిగువకు నీటి విడుదల జరగక

ఆయకట్టుదారుల ఇక్కట్లు

అద్దంకి, సెప్టెంబరు 19 : పమిడిపాడు మేజర్‌కు ఎగువ రైతులు గండి పెట్టడంతో దిగువ ఆయకట్టుకు నీటి విడుదల జరగక రైతులు ఇబ్బంది పడుతున్నారు. పమిడిపాడు మేజర్ కు వెంకటాపురం సమీపంలో అలవలపాడు రైతులు గతంలో ఉన్న తూము స్థానం లో పెద్ద తూము వేసేందుకు గండి పెట్టారు. దీంతో గతంలో విడుదల అయ్యే నీటి కంటే రెట్టింపు నీరు అలవలపాడు వైపు వెళ్ళే మైనర్ కాలువ కు వెళ్తుంది. దీంతో దిగువ ఆయకట్టు లో ఉన్న వెంకటాపురం, నాగుల పాడు గ్రామాల తో పాటు పలు గ్రామాల ఆయకట్టు కు నీటి విడుదల బాగా తగ్గింది. అధికారుల దృష్టికి తీసుకు పోయినా పట్టించుకోలేదని రైతులు ఆరోపిస్తున్నారు. ఇప్పటి కైనా అధికారులు స్పందించి గండి పూడ్చిచటం తో పాటు గతంలో ఉన్న తూములనే మరలా ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపట్టాలని దిగువ ఆయకట్టు రైతులు కోరుతు న్నారు.

పాత మద్రాస్ రోడ్డును అభివృద్ధి చేయండి

» మంత్రి జనార్దన్‌రెడ్డికి ఎమ్మెల్యే ఏలూరి విజ్ఞప్తి



పాత మద్రాస్ రోడ్డు పరిస్థితిని మంత్రికి వివరిస్తున్న ఎమ్మెల్యే ఏలూరి

పర్చూరు, సెప్టెంబరు 19 : పాత మద్రాస్ రోడ్డును జాతీయ రహదారిగా అభి వృద్ధి చేయాలని ఆర్అండ్‌బీ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డిని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివ రావు కోరారు. ఈ మేరకు గురువారం సెక్రటే రియట్‌లోని మంత్రి పేషీలో కలిశారు. గుం టూరు - ఒంగోలు వయా ప్రత్తిపాడు రోడ్డు అభివృద్ధితో ఈప్రాంతం రూపురేఖలు మారతా యన్నారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాల అభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడుతుందని మంత్రికి తెలిపారు. ఈ రహదారి అభివృద్ధి వల్ల ఒంగోలు, గుంటూరుకు త్వరితగతిన గమ్య స్థానానికి చేరే అవకాశం ఉందన్నారు. ఓల్డ్ మద్రాసు రోడ్డు అభి వృద్ధి చెందితే రహదారి ప్రాంతంతోపాటు, తీర ప్రాంత గ్రామాలకు రవాణా వ్యవస్థ సులభతరం అవుతుందన్నారు. దీంతో ప్రజల జీవన ప్రమా ణాలు మెరుగుపడతాయన్నారు. ప్రస్తుతం ఉన్న నేషనల్ హైవే వాహనాల రద్దీ తగ్గి రవాణా సౌకర్యం మెరుగుపడుతుందన్నారు. ఈ రహదారి నిర్మాణం వల్ల ట్రాఫిక్ సమస్య తగ్గి ప్రమాదాలు కూడా నివారించుకోవచ్చని తెలి పారు. ఇంకొల్లు పర్చూరు ప్రాంతా లలో అత్యధికంగా వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తునారని, రైతులకు ఎంతగానో ఉపయోగప డుతుందన్నారు. దీంతోపాటు ఇంకొల్లు - పర్చూరు రోడ్డులో అత్య ధికంగా శీతల గిడ్డంగులు ఉన్నా యన్నారు. రైతుల పంట ఉత్పత్తు లను తరలించేందుకు ఉపకరి స్తుందన్నాని ఏలూరి వివరించారు. ప్రస్తుతం పర్చూరు నుంచి ఇంకొ ల్లు పాత మద్రాస్ రోడ్డు పరి స్థితి అత్యంత దయనీయంగా మారిందని, వైసీపీ పాలనలో ఈ రోడ్లకు కనీస మరమ్మతులు కూడా చేయలేదన్నారు. దీనిపై సానుకూలంగా స్పందించిన మంత్రి రహ దారి నిర్మాణానికి కృషి చేస్తామని హామీ ఇచ్చి నట్లు ఏలూరి పేర్కొన్నారు.

నేడు మిన్నెకల్లులో ప్రజావేదిక

హాజరుకానున్న మంత్రి గొట్టిపాటి

సంతమాగులూరు, సెప్టెంబరు 19: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడు తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల 100 రోజుల కార్యాచరణపై సంతమాగులూరు మండలం మిన్నెకల్లు గ్రామంలో నేడు ప్రజావేదిక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో లక్ష్మీదేవి తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విద్యుత్ మంత్రి గొట్టి పాటి రవికుమార్ హాజరుకానున్నారని తెలిపారు. సంతమాగులూరు మండంలోని అన్ని గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, వార్డు మెంబర్లు, పంచాయతీ కార్య దర్శులు, సచివాలయ సిబ్బంది మిన్నెకల్లు గ్రామ సచివాలయం వద్ద శుక్రవారం ఉదయం 10:30 గంటలకు హాజరుకావాలని తెలిపారు.



పంగులూరు - తక్కెళ్లపాడు మధ్య రోడ్డు పరిస్థితి

పంగులూరు-తక్కెళ్లపాడు రోడ్డు ఛిద్రం

పంగులూరు, సెప్టెంబరు 19 : మండలంలోని తూర్పు తక్కెళ్లపాడు ప్రధాన రహదారి ఛిద్రమైంది. ఈ రహదారిపై రాకపోకలు సాగించలేక వాహనచోద కులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రధాన రహదారిపై ఎత్తు పల్లాలు, భారీ గోతులు ఏర్పడ్డాయి. దీంతో తరచూ ద్విచక్ర వాహనచోద కులు ప్రమాదాలకు గురవుతున్నారు. కనీస మరమ్మతులకు కూడా నోచుకో వడం లేదని ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అలవలపాడు, తూర్పుతక్కెళ్లపాడు గ్రామస్థులు మండల కేంద్రానికి ఈ రోడ్డు గుండానే రావాలి. పంగులూరు, తక్కెళ్లపాడు గ్రామ రైతులు, వ్యవసాయ కూలీలు పను ల నిమిత్తం పొలాలకు ఈ రహదారిపై నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. పం గులూరు పరిసర గ్రామాల ప్రజలు మేదరమిట్ల వైపు వెళ్లేందుకు జాతీయ రహదారిని చేరుకునేందుకు ఈ రహదారిని ఆశ్రయిస్తుంటారు. ఏళ్ల తరబడి మరమ్మతులకు నోచుకోక ఛిద్రమైన బీటీ రోడ్డును పునర్ నిర్మించాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

రెండవ జోన్‌కు నీరు విడుదల చేయాలి

మార్టూరు, సెప్టెంబరు 19 : రెండవ జోన్‌కు సాగర్ నుంచి మాగాణి భూములకు ఏప్రిల్ ఆఖరు వరకు నీటిని విడుదల చేయాలని కోరుతూ గురు వారం మార్టూరులో తహసీల్దార్ కార్యాలయంలో ఆర్‌డీవో గంధం రవీందర్‌కు రైతు సంఘం నాయకులు వినతిపత్రం అందచేశారు. రైతులకు వ్యవసాయం చేయడానికి పెట్టుబడి కోసం రూ.20వేలను సాయంగా అందించాలని, గత ఏ డాది ఖరీఫ్, రబీలో వేసిన పంటలు నష్టపోయిన వాటికి బీమా ఇవ్వాలని విన తిలో కోరారు. కార్యక్రమంలో సీఐటీయూ నేత బత్తుల హనుమంతరావు, రైతు సంఘం నాయకులు కందిమళ్ల రామకోటేశ్వరరావు, పాలెపు సాంబయ్య, గోను గుంట్ల మోహనరావు, కృష్ణమూర్తి, శివనాగేశ్వరరావు పాల్గొన్నారు.

ఎత్తిపోతలలో రెండు మోటార్ల చోరీ

ఆందోళనలో అంబడిపూడి రైతులు



చోరీ అయిన మోటార్లను చూపిస్తున్న రైతు

బల్లికురవ, సెప్టెంబరు 19 : మండలంలోని అంబడిపూడి గ్రామంలో ఉన్న రామానా యుడు ఎత్తిపోతల పథకంలో బుధవారం రాత్రి గుర్తు తెలి యని దొంగలు రెండు విలువైన మోటార్లను చోరీ చేశారు. గురు వారం ఎత్తిపోతల పథకం మోటార్లను ఆన్ చేసేందుకు వెళ్లిన రైతులు చోరీ జరిగిన విషయాన్ని గమనించి వెంటనే గ్రామంలోని రైతులకు సమా చారం అందించారు. రెండు లక్షల విలువ కలిగిన రెండు మోటార్లను దొంగలు అపహరించారని రైతులు తెలిపారు. పంటలు సాగు చేసే సమయంలో చోరీ జరగటంతో రైతుల్లో ఆందోళన నెలకొంది. గత నెలలో కూడా పొలాల్లో ఉన్న వ్యవసాయ మోటార్ల కేబుల్ వైర్లు చోరీ అయ్యాయని ఇప్పుడు మోటార్లు రెండు చోరీ జరిగాయని రైతులు తెలిపారు. మోటార్ల చోరీ విష యాన్ని పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తామని రైతులు తెలిపారు.

బైకును ఢీకొన్న కారు

ఇద్దరికి తీవ్ర గాయాలు

బల్లికురవ, సెప్టెంబరు 19 : మండల పరిధిలోని అద్దంకి-నార్కెట్‌పల్లి హైవే కొప్పెరపాడు వద్ద గుర్తు తెలియని కారు బైకును ఢీకొట్టింది. దీంతో బైకుపై ప్రయాణిస్తున్న కుంచపు అనిల్, నందా రమణమ్మను వారికి తీవ్రగాయాల య్యాయి. కొప్పెరపాడుకు వారు బేల్దారి పనుల నిమిత్తం అద్దంకి వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది. వారిని నర్సారావుపేట వైద్యశాలకు తలరించారు. కారు డ్రైవర్ ఆపకుండా పరారయ్యారు.

అదుపుతప్పిన కారు

మేదరమెట్ల, సెప్టెంబరు 19 : జాతీయ రహదారిలో అత్యవసర రన్‌వేపై కారు అదుపు తప్పి డివైడర్ దిమ్మెలను ఢీకొట్టింది. బుధవారం అర్ధరాత్రి చెన్నై వైపు నుంచి చిలకలూరిపేట వైపు వెళ్తున్న కారు అదుపుతప్పి డివైడర్ దిమ్మె లను ఢీకొంది. డ్రైవర్ శరత్‌కుమార్‌కు ఎటువంటి గాయాలు కాలేదు. కారు ముందుభాగం దెబ్బతిన్నది.

సబ్‌స్టేషన్‌లో ఆధునికీకరణ పనులు

నేడు ఒంగోలు నుంచి విద్యుత్ సరఫరా

అద్దంకి, సెప్టెంబరు 19 : గుళ్లాపల్లి గ్రోత్‌సెంటర్ వద్ద ఉన్న 132/33 కేవీ సబ్‌స్టేషన్‌లో ఆధునీకరణ పనుల దృష్ట్యా మేదరమెట్ల, అద్దంకిలో ఉన్న 132 కేవీ సబ్‌స్టేషన్ పరిధిలో గ్రామాలకు శుక్రవారం ఉదయం 7 గంటల నుంచి శనివారం రాత్రి 8 గంటల వరకు ఒంగోలు 220 కేవీ సబ్‌స్టేషన్ నుంచి విద్యు త్ సరఫరా జరుగుతుందని ఈఈ నల్లూరి మస్తాన్‌రావు తెలిపారు. ఆ సమ యంలో అంతరాయం ఏర్పడితే వినియోగదారులు సహకరించాలని కోరారు.

మేదరమెట్ల : సబ్ స్టేషన్‌లో అధునీకరణ పనులలో భాగంగా ఒంగోలు వన్ లైన్‌కు సంబంధించి సర్క్యూట్ బ్రేకర్‌ను మార్చుతున్నట్లు ఏఈ శ్రీనివాసరావు తెలిపారు. ఈ కారణంగా శుక్రవారం ఉదయం 7 గంటల నుంచి శనివారం రాత్రి 8గంటల వరకు ఒంగోలు నుంచి మేదరమెట్లకు విద్యుత్ సరఫరా జరు గుతుందని తెలిపారు. ఏ సమయంలోనైనా విద్యుత్ సరఫరలో అంతరాయం ఏర్పడితే సహకరించాలని వినియోగదారులకు ఆయన కోరారు.

మత్తు పదార్థాలతో భవిష్యత్ నాశనం



మాట్లాడుతున్న ఎస్ఐ రఫీ

మేదరమెట్ల, సెప్టెంబరు 19 : యువత మాదకద్రవ్యాలు, విచ్చలవిడి శృంగా రంతో భవిష్యత్ నాశనమవుతుందని, వాటికి యువత దూరంగా ఉండాలని ఎస్ఐ ఎస్కే మహమ్మద్ రఫీ అన్నారు. గురువారం మేదరమెట్ల సెయింట్ ఆర్నాల్డ్స్ హైస్కూల్‌లో హెచ్‌ఐవీ, ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆద్వర్యంలో నిర్వ హించిన అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న వయస్సులోనే యువత, హెచ్‌ఐవీ, ఎయిడ్స్ వ్యాధిబారిన పడుతున్నారని, అవగాహన లేకపోవడంవల్లే ఇలాంటి తప్పులు జరుగుతున్నాయని ఎస్ఐ అన్నారు. ఏఆర్‌టీ సెంటర్‌లో ఉచిత వైద్య పరీక్షలు, మందులు అందుబాటులో ఉన్నట్లు చెప్పారు. కార్యక్రమంలో హెల్త్ టీఐ బీవీ సాగర్, ఐటీసీటీ కౌన్సిలర్ శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు ఆశీర్వాదం, హెల్త్ ఎంఈవీ రాధ, భార్గవ్, కృష్ణవేణి, దుర్గ, సువార్త, శారద పాల్గొన్నారు.

హెచ్‌ఐవీపై అవగహన

చీరాలటౌన్, సెప్టెంబరు 19 : హెచ్‌ఐవీ బారినపడకుండా ప్రజలు జాగ్ర త్తలు పాటించాలని పలువురు వక్తలు సూచించారు. గురువారం సెయింట్ మార్క్స్ లూథరన్ కళాశాలలో మహిళా మండలి ఆధ్వర్యంలో హెచ్‌ఐవీ ఎయి డ్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో టీఐ ప్రాజెక్ట్ డైరక్టర్ శ్రీనివాసరెడ్డి ప్రతినిధులు సంధ్య ప్రమాదా లను ఏవిధంగా నియంత్రించాలో అవగాహన కల్పించారు. అంతేకాకుండా రోగాలబారిన పడిన వారు తీసుకోవాల్సి జాగ్రత్తలు వివరించారు. అవగాహన పత్రాలను ప్రదర్శించారు. కార్యక్రమంలో ప్రతినిధులు శిరీష, గీత, విజయ్, దానమ్మ, సంకీర్తన, కళాశాల ప్రిన్సిపల్ పుష్పరాజ్, విద్యార్థులు పాల్గొన్నారు.



ర్యాలీలో పాల్గొన్న అధికారులు, సిబ్బంది

పరిసరాల పరిశుభ్రతకు సహకరించాలి

పంగులూరు, సెప్టెంబరు 19 : స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, పరిసరాల పరిశుభ్రతకు సహకరించాలని ఎంపీడీవో రామాంజనేయులు కోరారు. స్వచ్ఛత హి సేవలో భాగంగా వివిధ శాఖల అధికా రులు, సిబ్బంది, పాఠశాల విద్యార్థులు వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఇంటితోపాటు చుట్టుపక్కల ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ప్రధాన కూడలిలో మానవహారం నిర్వహించి పరిశుభ్రత చర్యలపై ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో సర్పంచ్ గుడిపూడి నాగేంద్రం, నోడల్ అధికారి రామ్‌కుమార్, ఇ.ఓ.ఆర్డీ. రాంబాబు, కార్యదర్శి సునీత, రామారావు, ఆరోగ్య సిబ్బంది, విద్యార్థులు, ఆశాలు పాల్గొన్నారు.

వీధి కుక్కల దాడి

» భయాందోళనలో స్థానికులు, పాదచారులు

» మునిసిపల్ అధికారుల చొరవతో సమస్యకు పరిష్కారం

చీరాలటౌన్, సెప్టెంబరు 19 : చీరాల పురపాలక పరిధిలోని పలు ప్రాంతాల్లో వీధి కుక్కల బెడదతో స్థానికులు బెంబేలెత్తుతున్నారు. ఇదే తరహాలో తాజాగా బుధ వారం జరిగింది. దీంతో మునిసిపల్ అధికారుల చొరవతో సమస్యకు పరిష్కారం లభించింది. వివరాల్లోకి వెళితే రామనగర్ 300 కాలనీకు చెందిన జగన్ రోజు వారీ కూలీతో కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. ఈక్రమంలోనే సాయంత్రం సమ యంలో ఇంటికి వెళుతుండగా ఆదే ప్రాంతానికి చెందిన ఓ యజమాని వీధి కుక్క ఇతనిపై దాడి చేసింది. దీంతో స్థానికులు కుక్క బారి నుంచి అతడిని రక్షించి తీవ్రంగా గాయపడిన బాధితుడిని హాస్పిటల్‌కు తరలించారు. ఆ కుక్క ఇప్పటికే పదుల సంఖ్యలో దాడులకు పాల్పడినట్లు స్థానికులు చెప్తున్నారు. ఈక్రమంలో సమ స్యను మునిసిపల్ కమిషనర్ దృష్టికి తీసుకుని వెళ్లగా దీంతో వెంటనే ఆయన సిబ్బం దిని నియమించి గురువారం కుక్కను ఇతర మండలంలోని జన సంచారంలేని ప్రాంతానికి తరలించారు. ఈక్రమంలో ఎంతోకాలంగా అవస్థలు పడుతున్న స్థాని కులు కమిషనర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

సోషల్ ఆడిట్‌పై గ్రామ సభ

కారంచేడు (పర్చూరు), సెప్టెంబరు 19 : మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామి పథకానికి సబంధించి జరిగిన పనులపై గురువారం ఎంపీడీవో కార్యాలయం ప్రాంగ ణంలో సోషల్ ఆడిపై ప్రజా వేదికగా గ్రామ సభ నిర్వహించారు. కార్యక్రమంలో ఏపీఎస్ఎస్ఏటీ ఈశ్వర్, ఎంపీడీవో లక్ష్మీనారాయణ, బాపట్ల క్లస్టర్ ఏడీఏ సువార్త, హెచ్‌ఆర్ మేనేజర్ చంద్ర శేఖర్, సోషల్ ఆడిట్ సిబ్బంది, ఏపీవో బుల్లియ్య, ఈసీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

పౌష్టికాహారంతో తల్లీబిడ్డకు ఆరోగ్యం



పౌష్టికాహారాన్ని పంపిణీ చేస్తున్న సీడీపీవో

అద్దంకిటౌన్, సెప్టెంబరు 19 : గర్భిణులు, బాలింతలు పౌష్టిక ఆహారాన్ని క్రమం తప్పకుండా తీసుకున్నప్పుడే తల్లీబిడ్డ ఆరోగ్యంగా ఉంటారని సీడీపీవో ఏ కృష్ణకు మారి అన్నారు. గురువారం మండలంలోని గోవాడ గ్రామంలోని అంగన్‌వాడీ కేం ద్రం-1లో గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం, రక్తహీనత, తీసుకోవలిసిన జాగ్ర త్తలపై అవగాహన కల్పించారు. సీడీపీవో మాట్లాడుతూ చిరుధాన్యాలు, ఆకుకుర లతో పాటు కేంద్రంలో అందించే పాలు, గుడ్లు, బాలసంజీవని కిట్ ఆహారాన్ని విని యోగించుకోవాలని సూచించారు. సైకిళ్లతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ బి.ఇందిరమ్మ, అంగన్‌వాడీ కార్యకర్తలు పి.రాధ, జి.సుశీల, జ్యోతి, మౌ నిక, ఏఎన్‌ఎంలు, ఆశాలు, ఉపాధ్యాయులు కె.శిరీషా, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

బ్రిడ్జికి ఇరువైపులా కోత

» ప్రమాదకరంగా మారిన రోడ్డు

» బస్తాలు వేసి చేతులుదులుపుకున్న అధికారులు



గంగవరం రోడ్డులో ఉంచిన బస్తాలు

ఇంకొల్లు, సెప్టెంబరు 19 : ఇంకొల్లు నుంచి గంగవరం ఆర్అండ్‌బీ రహదా రిలో వాగుపై ఉన్న బ్రిడ్జికి ఇరువైపులా రోడ్డు కోతకు గురై ప్రమాదకరంగా ఉంది. నాలు గైదు సంవత్సరాలుగా ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎప్పుడు ఏం ప్రమాదం జరుగుతుందోనని భయాం దోళనలు వ్యక్తం చేస్తున్నారు. ఈ రహదారిలోనే విద్యా సంస్థలు కూడా ఉన్నాయి. రోజూ 2వేల మంది విద్యార్థులు, 10 గ్రామాల ప్ర జలు రాకపోకలు సాగిస్తుంటారు. సుమారు 100 మీటర్ల మేర రోడ్డు కోతకు గురి కావడంతో ఎదురెదురుగా వాహనాలు వచ్చినప్పుడు ప్రమాదాలు జరుగుతాయని ఆందోళన చెందు తున్నారు. ఈ ప్రాంతంలో అధికా రులు కేవలం బస్తాలను ఏర్పాటు చేసి చేతులు దుపులుకున్నారు. బస్తాలతో ప్రమాదాలు ఆగుతాయా అని ప్రయాణికులు ప్రశ్నిస్తున్నారు.

మురుగు కదిలే దారేది

» ఇంకొల్లులో కానరాని స్వచ్ఛ కార్యక్రమాలు

» కాలువల్లో చెత్త ,చిల్లచెట్లు

» ఆందోళనలో ప్రజలు



గొల్లపాలెం రోడ్డులో ప్రధాన మురుగు కాల్వ, ప్రధానకూడలి వద్ద పూడిపోయిన కాలువ, చిల్లచెట్లతో ముందుకు కదలని మురుగు

ఇంకొల్లు, సెప్టెంబరు 19 : స్వచ్చత హి సేవ కార్యక్రమం ప్రకటనలకే పరిమితమైందని ప్రజలు విమర్శిస్తున్నారు. ఇంకొల్లులో ప్రచారం తప్ప పారిశుధ్య పనులు చేపట్టిన దాఖలాలు లేవని, మురుగు కాలువల నుంచి వచ్చే కంపు తో నరకం చూస్తున్నామని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పెద్ద ఎత్తున స్వచ్ఛత కార్య క్రమాలు చేపడుతున్నా ఇంకొల్లులో మురుగు కాలువల వైపు చూసే వారే లేరని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడి మురుగు కాల్వలు అధ్వానంగా ఉన్నాయి. కాలువల్లో పూడిక తీయక ఎక్కడి మురుగు అక్కడే ఉంది. కొన్ని కాలువల్లో చిల్లచెట్లు కూడా పెరిగిపోయి నీరు పారే పరిస్థితి లేదు. వైసీపీ పాలనలో కాలువలను బాగుచేసిన పాపాన పోలేదని స్థానికులు చెప్తున్నారు. ప్రధాన కాలువల్లో చెత్తాచెదారం తీయకపోవడంతో దోమలబెడద ఎక్కువైందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. ఒకపక్క గ్రామాల్లో వైరల్ జ్వరాలు విజృంభిస్తున్న క్రమంలో ఎప్పుడు ఏం రోగాలు వస్తాయోనని ప్రజలు భయపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు అన్ని మురుగుకాలువ లను శుభ్రం చేయడంతోపాటు పారిశుధ్య పనులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.



రైతులకు సూచనలిస్తున్న ఉద్యాన అధికారి హన్మంత్‌నాయక్

23లోపు ఈ-పంట నమోదు చేసుకోవాలి

బల్లికురవ, సెప్టెంబరు 19 : ఉద్యాన పంటలు సాగు చేసిన రైతులు 23వ తేదీలోపు ఈ-పంట నమోదు చేసుకోవాలని మార్టూరు సబ్ డీవి జన్ అధికారి హన్మంత్‌నాయక్ కోరారు. గురువారం మండలంలోని మల్లాయపాలెం, కొప్పెరపాలెం, వల్లాపల్లి, ముక్తేశ్వరం గ్రామాలలో రైతులు సాగు చేసిన పంటలను ఉద్యాన అధికారి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ పంటలు సాగు చేసిన రైతులు ఈ పంట నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలన్నారు. లేకుంటే ప్రభుత్వం ద్వారా అందే రాయితీలు పంటలకు వర్తించవని వివ రించారు. వెంటనే మిర్చి, అరటి, బొప్పాయి వంటి ఉద్యాన వన పంటలు సాగు చేసిన రైతులు గ్రామాలలో ఉన్న రైతు సేవా కేంద్రాలలో ఉన్న సిబ్బందితో పంట నమోదు చేయించుకోవాలని రైతులకు సూచించారు.

దాతల సహకారంతో బేబీ ఫీడింగ్ రూం



ఇంకొల్లు, సెప్టెంబరు 19 : ఇంకొల్లు బస్టాండ్ ఆవరణలో గ్రామానికి చెందిన దాత పాలేరు రామకృష్ణ తన తండ్రి పాలేరు వెంకటేశ్వర్లు జ్ఞాపకార్థం బేబీ ఫీడింగ్ రూంను ఏర్పాటు చేసా రు. ఆర్టీసీ అధికారుల అనుమ తితో బస్టాండ్ ఆవరణలో చంటి బిడ్డలకు తల్లులు పాలు ఇచ్చే గది నిర్మాణానికి సుమారు రూ.లక్షపైగా ఖర్చు చేసారు. ఇం దులో సోఫా, ఫ్యాన్ సౌకర్యాలు ఏర్పాటు చేసారు. ఎమ్మెల్యే ఏలూరి చేతుల మీదగా ఈ రూం ప్రారంభించేందుకు సిద్ధం చేశారు.



మాట్లాడుతున్న మునిసిపల్ కమిషనర్ చక్రవర్తి

ప్రజారోగ్యంతో చెలగాటమాడితే చర్యలు

చీరాలటౌన్, సెప్టెంబరు 19 : సీవేజ్ వాటర్‌ను ప్రభుత్వ నియమ నిబంధనలకు భిన్నంగా డంప్ చేసినట్లయితే శాఖాపరమైన చర్యలు తప్పవని మునిసిపల్ కమిషనర్ చక్రవర్తి హెచ్చరించారు. డీస్లడ్జింగ్ వాహనదారులతో గురువారం కమిషనర్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ వాహనదారులు రోజువారీ సేకరించే సీవేజ్ వాటర్‌ను ప్రభుత్వ నిబంధనల ప్రకారం రామాపురం లోని సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ యూనిట్‌లో ఏర్పాటు చేసిన ఎఫ్ఎస్ టీపీలో మాత్రమే డంప్ చేయాలని సూచించారు. వివరాలకు ప్లాంట్ ఏజెన్సీ ఇంచార్జి చంద్ - 63024 92122, ఆఫీస్ ఇన్‌చార్జి పులి ఉదయ్ - 798128196 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో శానిటరీ అధికారులు, అసిస్టెంట్ ఇంజనీర్‌లు, వాహనదారులు, కార్యా లయ సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

తహసీల్దార్‌కు రైతు సంఘం వినతి

ఇంకొల్లు, సెప్టెంబరు 19 : రైతుల సమస్యలను పరిష్కరించాలని రైతు సంఘం నాయకులు గురువారం తహసీల్దార్ ప్రమీలకు వినతిపత్రం అందజేసారు. అన్నదాత సుఖీభవ పథకాన్ని వెంటనే అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. రెవెన్యూ సమస్యలతో సంబంధం లేకుండా బ్యాంకుల ద్వారా రుణాలను ఇప్పించాలని, కౌలు రైతులకు కార్డులతో పాటు రాయితీలను అందించాలని ఆ వినతిపత్రంలో కోరారు. చివరి భూములకు సాగునీరు అందించేలా చూడాలని, ఎరువుల కొరత లేకుండా అందించాలని కోరారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపా ధ్యక్షులు కందిమళ్ల రామకోటేశ్వరరావు,మండల అధ్యక్షుడు నార్నె సింగ య్యనలతోటి భానురైతుసంఘం నాయకులు పాల్గొన్నారు.

విత్తన శుద్ధిపై అవగాహన

స్వర్ణ (పర్చూరు), సెప్టెంబరు 19 : విత్తన శుద్ధి, ఎరువుల యాజ మాన్యంపై రైతులు తప్పక అవగాహన కలిగి ఉండాలని ఏడీఏ ఎస్.మో హనరావు అన్నారు. పొలంబడి కార్యక్రమంలో భాగంగా కారంచేడు మండలంలోని స్వర్ణ గ్రామంలో రైతులకు గురువారం అవగాహన కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విత్తన శుద్ధి వలన కలిగే ప్రయోజనాలను ఆయన వివరించారు.

అవసరానికి మించి ఎరువులను వాడకూదన్నారు. సాగుచేసే ప్రతి రైతు ఈకేవైసీ ద్వారా పంట నమోదును చేయించుకోవాలని సూచిం చారు. కార్యక్రమంలో ఏవో సుధాకర్, వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో కాంట్రాక్ట్ ఎలక్ట్రీషియన్ దుర్మరణం

» కారంచేడు మండలం దగ్గుబాడు వాసి

» ఎల్‌టీ డబుల్ ఫీడింగ్ లైన్‌పై అవగాహన లోపంతోనే ప్రమాదం



సుమంత్ మృతదేహం

రామకృష్ణాపురం(చీరాలటౌన్), సెప్టెంబరు 19 : విద్యుత్ మరమ్మతులలో అవగాహనలో పంతో కాంట్రాక్ట్ ఎలక్ట్రీషియన్ మృతిచెందాడు. ఈ ఘటన చీరాల మండలం రామకృష్ణాపు రంలో గురువారం సాయంత్రం చోటుచేసుకుం ది. అందిన వివరాల ప్రకారం కారంచేడు మం డలం దగ్గుబాడుకు చెందిన గానుగపాటి ప్రసా ద్ మేరీ దంపతులకు సుమంత్(20) రెండవ కుమారుడు. వీరిది వ్యవసాయ కుటుంబం. సుమంత్ ఐటీఐ పూర్తి చేసి కాంట్రాక్ట్ పద్ధతిలో ఎలక్ట్రీషియన్‌గా పని చేస్తున్నాడు. బుధ, గురు వారాల్లో రామకృష్ణాపురంలో జరుగుతున్న మర మ్మతులకు ఎనిమిది మందితో కలిసి హాజర య్యాడు. ఈ క్రమంలోనే గురువారం సాయం త్రం వరకు పనులు చేశారు. అయితే చివరి సమయంలో బొడ్డురాయి సమీపంలో ఎల్‌టీ లైన్‌లో జంపర్ కొట్టేందుకు అవగాహన లోపంతో డబుల్ ఫీడింగ్ లైన్‌కు సం బంధి చిన స్తంభం ఎక్కాడు. దీంతో రెండు చేతు లకు షాక్ తగిలి స్తంభం పై నుంచి జారి పక్కనే ఉన్న గోడపై పడ్డాడు. దీంతో సమా చారం అందుకున్న విద్యుత్ ఏడీఈ తోట శ్రీని వాసరావు తన కారులో చీరాల ఏరియా వైద్య శాలకు తరలించారు. అయితే పరీక్షలు నిర్వ హించిన వైద్యులు అప్పటికే మృతిచెందినట్లు నిర్ధారించారు. ఘటనపై వన్‌టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం చీరాల ఏరియా వైద్యశాలకు తరలించారు.